01ATP09F_01ATP09F.qxd 09-12-2023 PM 10:58 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 10 డిసెంబర్ 2023 పేజీలు : 04

అర్హులైన ప్రతి పేదవారికి భూ పంపిణీ

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

భూమి పట్టా అందచేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

నార్పల రూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త

అర్హులైన ప్రతి పేదవాడికి భూమిని పంపిణీ చేయాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. నియోజకవర్గం స్థాయి భూ పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 424 ఎకరాలకు సంబంధించి పట్టాలను 302 మందికి అందచేశారు. 2003 708 మందికి నిషేదిత భూముల జాబితా నుండి తొలగించి అమ్ముకునే హక్కు పత్రాలను అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అనుభవజ్ఞుడినని చెప్పుకొనే చంద్రబాబునాయుడు పేదవారికి భూహక్కు కల్పించాలనే ఆలోచన ఎందుకు రాలేదని ప్రశ్నించారు. భూ పంపిణీ ద్వారా ఇచ్చిన భూములను అమ్ముకునే పరిస్థితిలో లేని పేదవాడికి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న భూమిని అమ్ముకునే హక్కు కల్పించిన ఘనత జగనన్నకు దక్కుతుందన్నారు. గత పాలకుల నిర్వాకంతో పేదలు అన్ని రంగాల్లో వెనుకబడి తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. జగనన్న నాలుగున్నర ఏళ్ల పాలనలో పార్టీలు, కులాలు, మతాలు చూడకుండా పేదలే అర్హతగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. సంక్షేమం, అభివృద్ధి తాము ఇది చేశామని ధైర్యంగా

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దమనసుతో ఆలోచన చేసి అర్హులైన ప్రతి పేదవాడికి భూ హక్కు కల్పిస్తున్నారన్నారు. భూముల వివాదాల్లో నలిగిపోతున్న వారికి జగనన్న భూ సర్వే, భూ రక్ష కింద చెబుతున్నామని గత పాలకులు ఏమి చేశారో చెప్పే ధైర్యం వుందా అని ప్రశ్నించారు. రానున్న కాలంలో సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే మరలా మన ప్రభుత్వానికి మద్దతు పలకాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సత్యనారాయణరెడ్డి, ఎంఎస్ఎంఈ రాష్ట్ర డైరెక్టర్ నిట్టూరు రఘునాథరెడ్డి, జెడ్‌పివైస్‌చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, మిద్దె కుళ్లాయప్ప, మండల అధికారులు, సచివాలయం సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ముందు ఇచ్చి అసైన్మెంట్ అయిన 1413 ఎకరాలకు సంబంధించిన వివాదాలకు తావు లేకుండా భూ సర్వే చేపించారన్నారు. గతంలో చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ నార్పల

కర్ణాటకలో దారుణం

- ❖ ఆంధ్ర అయ్యప్పభక్తులపై దూసుకెళ్లిన కారు
- ❖ ఒకరు దుర్మరణం
- ❖ ఇద్దరికి తీవ్రగాయాలు
- ❖ రాయదుర్గం నుండి పాదయాత్ర

తీవ్రంగా గాయపడిన అయ్యప్పస్వాములు, అంబులెన్స్‌లో తరలిస్తున్న దృశ్యం

హిందూపురం/రాయదుర్గం డిసెంబర్ 9 ప్రభాతవార్త

కాలినడకన శబరిమల పుణ్యక్షేత్రానికి వెళుతున్న రాయదుర్గం ప్రాంత అయ్యప్పస్వాములపై అతివేగంగా వచ్చిన కారు దూసుకపోయిన దారుణ సంఘటనలో ఒకరు అక్కడి కక్కడే మృతి చెందగా ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. చిక్‌బళ్లాపూర్ జిల్లా గౌరిబిదనూరు ఎస్ఐ రమేష్, అయ్యప్పస్వాములు తెలిపిన మేరకు వివరాలు ఇలా వున్నాయి. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గానికిచెందిన దాదాపు 40 మంది అయ్యప్ప భక్తులు కొన్ని రోజుల క్రితం ఇరుముడి కట్టుకుని పాదయాత్రగా బయలుదేరారు. శనివారం మధ్యాహ్నం హిందూపురం మండలంలోని కిరికెర శ్రీఅయ్యప్ప స్వామి సన్నిదానంలో అన్నదానం స్వీకరించి తిరిగి బయలుదేరారు. హిందూపురం - బెంగుళూరు ప్రధాన రహదారిలో కర్ణాటకలో గౌరిబిదనూరు పోలీసుస్టేషన్ పరిధిలోని కుడుములకుంట గ్రామం వద్ద రోడ్డు పక్కన వెళుతున్న స్వాములను ఒక్కసారిగా మారుతి 800 కారు ఢీ కొంది. ఆ వెంటనే ప్రమాదానికి కారణమైన వారు కారుతోసహా అక్కడినుండి పరారయ్యారు. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు రోడ్డు పక్కన వెళుతున్నటికీ కారు డ్రైవర్ అతివేగంగా నిర్లక్ష్యంగా నడిపి యాక్సిడెంట్ చేశాడని తెలిపారు. కారు నెంబర్ కెఎ43ఎం 6750. వెంటనే స్పందించిన స్థానికులు గౌరిబిదనూరుకు బాధితులను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. కాగా ఈ దుర్ఘటనలో వెంకటేష్ (55) అక్కడికక్కడే మృతి చెందగా మణికంఠ, ప్రహ్లాదలు తీవ్రంగా గాయపడ్డారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని కారు నెంబర్ ఆధారంగా ఆచూకి కనుగొంటామని వెల్లడించిన కర్ణాటక పోలీసులు.

నూతన రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి ఉషాశ్రీ చరణ్

భూమి పూజ చేసిన మంత్రి ఉషాశ్రీ చరణ్

కంబదూర్,డిసెంబర్ 9,ప్రభాతవార్త:

మండల కేంద్రంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంజూరు అయిన నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శనివారం మంత్రి ఉషా శ్రీ చరణ్ స్థానికి నాయకులతో కలసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఆభివృద్ధి సీఎం జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని మంత్రి ఉషాశ్రీ చరణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు వైసీపీ కృషి

- ప్రజలకు మంచి చేయడంలో మేమే ముందంజ
- రాబోయే రోజుల్లో మరిన్ని సబ్ స్టేషన్లు ఏర్పాటుకు శ్రీకారం
- ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

సబ్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

గుమ్మఘట్ట, డిసెంబర్ 9 ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వంలో ప్రజలు జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చే స్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండల పరిధిలోని 75 వీరాపురం గ్రామంలో శనివారం 33/11 లెవెన్ కెవి సబ్ స్టేషన్‌ను రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఏప్రిల్ నెలలో సబ్ స్టేషన్‌కు భూమి పూజ చేసి త్వరితగతిన రైతుల కోసం విద్యుత్ అంతరాయం కాకుండా దాదాపు 3 కోట్ల అంచనాలతో 33/11 లెవెన్ కవి సబ్ స్టేషన్‌ను నేడు ప్రారంభించామని ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా రైతుల కోసం మరిన్ని సబ్ స్టేషన్‌లు ఏర్పాటు చేయడానికి మేము మా వైసిపి ప్రభుత్వం మా మ ఉఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుంటారని తెలిపారు. రైతుల పక్షపాతిగా చెప్పుకోవడంలో సందేహం లేదని ఆయన కొనియాడారు. రైతుల పక్షాన రైతుల కోసం మరిన్ని విద్యుత్ సబ్ స్టేషన్లను, రైతులకు కావాల్సిన విత్తనాలు ఎరువులు రైతు భరోసా కేంద్రాల ద్వారా ఇప్పించి రైతులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందు ఉంటారని అందుకే ఆయనను రైతు పక్షపాతిగా పిలవడం వచ్చిందన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో నేను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో పలు గ్రామాల్లో ట్రాన్స్ ఫార్మర్లు 33/11 కెవి సబ్ స్టేషన్లు చాలా చేశామని అడిగిన వెంటనే త్వరగా పూర్తి చేసి రైతుల పక్షాన నిలబడటం ప్రభుత్వ ధ్యేయం మా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి పిఎస్ మహేష్ ఎంపిపి భవాని, ఆ గ్రామ సర్పంచు పూజారి నాగరాజు విద్యుత్ డీ శేషాద్రికుమార్ ఏఈ బాలుతోపాటు కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, నేత్రపల్లి కాంతారెడ్డి మాధవరెడ్డి భోజరాజునాయక్ సర్పంచులు రమేష్ కొట్ల ఉమేష్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, జయరాంరెడ్డి బేలోడు రామాంజినేయులు, గుమ్మఘట్ట ర ఆజు వీరాపురం రవి భంభం స్వామితోపాటు విద్యుత్ అధికారులు, వైఎస్ఆర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

త్వరితగతిన బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకురండి

- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, డిసెంబర్ 9 ప్రభాతవార్త

నగరంలోని అశోక్‌నగర్ బ్రిడ్జిన త్వరితగతిన వినియోగంలోకి తీసుకు రావా లని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆదేశించారు. నగరంలోని అశోక్ నగర్‌లో నూతనంగా నిర్మించిన బ్రిఒడ్జిని ఎమ్మెల్యే అనం త వెంకటరమణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులతో సమస్య లను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు సూచించిన మేరకు అలైన్‌మెంట్‌ను చేయాలని ఆదేశించారు. మురుగునీరు సాఫీగా సాగేందుకై డ్రైనేజీ పనులను చేపట్టాలని సూచించారు.

అశోక్‌నగర్ మొదటి క్రాస్‌కు వాహనాలు వెళ్లేందుకు ఎసరిగా దారి లేదని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాహనాలు సాఫీగా సాగేలా చర్యలు తీసకుంటామని సూచించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కార్పోరేటర్ సైఫుల్లా బేగ్, ఈఈలు సూర్యనా రాయణ, జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి, వైసీపీ నేతలు రవి, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంత

వృత్తి ధర్మాన్ని పాటించాలి

- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మన్మధరావు

న్యాయమూర్తి మన్మధరావుకు స్వాగతం పలుకుతున్న జిల్లా ఎస్పి , మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి మన్మధరావు

హిందూపురం టౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త

న్యాయవాదులు వృత్తి ధర్మాన్ని పాటించాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మన్మధరావు అన్నారు. హిందూపురం బార్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు శనివారం ఆయన హిందూపురం పట్టణానికి వచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్, జూనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మి, సత్యసాయి జిల్లా ఎస్పి మాధవరెడ్డి, తదితరులు హైకోర్టు న్యాయమూర్తి మన్మధరావుకు పుష్పగుచ్ఛం అందచేసి స్వాగతం పలికారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయవాదులు క్రమశిక్షణ పట్టుదల అంకితభావంతో పనిచేస్తే వృత్తిలో రాణించేందుకు అవకాశం వుంటుందన్నారు. న్యాయవాద వృత్తి ఎంతో కఠినమైందని అయితే నైపుణ్యత పట్టుదలతో ముందుకెళితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. నిరుత్సాహపడకుండా వృత్తి ధర్మాన్ని పాటిస్తూ ముందుకెళితే విజయాలు సాధించవచ్చన్నారు. జూనియర్ న్యాయవాదులు వృత్తి పట్ల అంకితభావంతో వుండి తగిన మెలకువలను సీనియర్ల నుండి తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా కక్షదారుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకుంటూ ఎప్పటికప్పుడు మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవసరమైన మేరకు ఉపయోగించుకోవాలని గతంలో కంటే ప్రస్తుతం అనేక సౌకర్యాలు న్యాయవాదులకు కక్షదారులకు అందుబాటులో వున్నాయని మన్మధరావు తెలిపారు. ఇందులో భాగంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, సీనియర్ న్యాయవాదులు నాగభూషణరావు, రామచంద్రారెడ్డి, సుదర్శన్, సిద్ధు, తదితరులు స్థానిక కోర్టులో నెలకొన్న సమస్యలపై పరిపాలన న్యాయమూర్తికి వినతిపత్రం అందచేశారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మన్మధరావును ఘనంగా సన్మానించారు.

బిజెపి అంటేనే ప్రగతి.. కాంగ్రెస్ అంటే స్కాంలు

- బిజెపి నేత చిరంజీవిరెడ్డి

ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపి నేతలు

అనంతపురం సిటీ, డిసెంబర్ 9 ప్రభాతవార్త

బిజెపి అంటే ప్రగతి అని.. కాంగ్రెస్ అంటే స్కాములని బిజెపి అనంతపురం పార్లమెంట్ కన్వీనర్ కనంపల్లి చిరంజీ విరెడ్డి పేర్కొన్నారు. ఝార్ఖాం డ్‌కు చెందిన ఎంపి ధీరజ్ సహాతో ఐటి శాఖ రూ.250 కోట్లు స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో బిజెపి ఆధ్వర్యంలో నగరంలో ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ పార్టీ నాయకుల అవినీతిని ఖండించారు. కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ కన్వీనర్ కనంపల్లి చిరంజీవిరెడ్డి, జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, కడప జిల్లా ఇన్‌చార్జ్ వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్య దర్శి అశోక్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలన అంతా అవినీతి మయంగా కొనసాగిందన్నారు. కాంగ్రెస్ నేతలు అది, కారంలో ఉన్నప్పుడు దేశ మంత అవినీతికి పాల్పడి దోచుకుతి న్నాంన్నారు. కాంగ్రెస్ పార్టీ అంతా అవినీతి మయమని అందుకే దేశ ప్రజలు కేవలం మూడు రాష్ట్రాలకే కాంగ్రెస్ పార్టీని పరిమితం చేశారన్నారు. నేడు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ పటంలో మొదటి స్థానంలో నిలిచేలా పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. అవినీతికి పాల్పడ్డ కాంగ్రెస్ నేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రత్నమయ్య, లక్ష్మిదేవి, లలిత్‌కుమార్, శ్రీధర్‌చౌదరి, చంద్రశేఖర్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో మాజీ మంత్రి కాలవ...

కణేకల్లు, డిసెంబర్ 09 ప్రభాతవార్త:

వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి కాలవ

మండలంలోని తుమ్మి గనూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు కటమ్మెకొట్రి కుమారుడు వివాహ రిసెప్షన్‌లో శనివారం తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మూడు ముళ్ల బంధంతో ఏకమైన మీరఱు కలకాలం అన్యోన్యంగా జీవించాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప, నాగార్జున, ముజ్జు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా కార్తీక దీపోత్సవం...

రాయదుర్గం, డిసెంబర్ 09 ప్రభాతవార్త:

ప్రత్యేక అలంకరణలలో ఉన్న స్వామివారు...

మండలంలోని మల్లాపురం గ్రామ పరిధిలో వెలసిన శ్రీ విప్రమలై లక్ష్మినరసింహస్వామి దేవాలయంలో కార్తీక మాసం శనివారం స్వామి నక్షత్రం సందర్భంగా కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి గౌరవాద్యక్షులు శ్రీ రామూర్తిస్వామిజీ ఆధ్వర్యంలో శ్రీ ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యం స్వామి శ్రీ స్వామివారికి సుప్రభాతసేవ, పంచామృతాబిషేకం, పుష్పాలంకరణ, నైవేద్యం పూజలు నిర్వహించారు.

ఆలయంలో దీపాలను వెలిగిస్తున్న భక్తులు

సాయంకాలం పురోహిత బృందం వారిచే అఖండ దీపారాధన ప్రారంభించారు. కార్తీకదీపం ఉత్సవానికి అశేషంగా తరలివచ్చిన మహిళలఉ సామూహిక దీపారాధన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు బిఎం.తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు ధర్మన్న, కార్యదర్శి గురురాఘవేంద్ర, కోశాధికారులు జీఎం. నరసింహులు, ఎస్ఆర్ఎస్ సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు గురునాథ్‌రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుఫానుకు నేలకొరిగిన బీరకాయ పంట...

నెలకొరిగిన బీరకాయ పంట....

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 09 ప్రభాతవార్త:

మండలంలో శనివారం తెల్లవారుజామున తుఫాను వల్ల కురిసన మరియు అతివేగంగా వీచిన గాలి వల్ల బీరకాయ పంట నేలకొరి గింది. మండలపరిధిలోని కదరంపల్లి గ్రామానికి సంబంధించిన రైతు తన పొలంలో బీరకాయ సాగు చేశారు. అందులో తుపాను వల్ల సుమారు రెండు ఎకరాలు పంట దెబ్బతినడంతో దాదాపు రూ.2లక్షలు నష్టంవాటిల్లినట్లు ఆయనవాపోయాడు. పంటపరిశీలించి ప్రభు త్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని ఆ రైతు ప్రభుత్వాన్ని కోరాడు.

ఆగిపోయిన నిర్మాణ పనులు...

ప్రజా ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు..

అధికారులు స్పందించకపోతే మున్సిపల్ కార్యాలయం వద్ద దీక్ష

చేపడుతానన్న మాజీ వైస్ ఛైర్మన్ కడ్డిపూడి మహబూబ్‌బాషా.

ఆగిపోయిన పనులను చూపుతున్న మాజీ వైస్ ఛైర్మన్ మహబూబ్‌బాషా

రాయదుర్గం, డిసెంబర్ 09 ప్రభాతవార్త:

పట్టణంలోని పురపాలక సంఘం పరిధిలో కొత్త సిసిరోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు అటక్కెకాయని, నిర్మాణ దశలో ఉన్న పనులు సైతం ఎక్కడిక్కడే ఆగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వైస్ ఛైర్మెన్ వలీబాషా ప్రాతినిధ్యం వహిస్తున్న 5వ వార్డులోని చాకలివీధి, ఓబుళాచారి రోడ్డు, జమ్మానువీధిలో రెండు నెలల క్రితం సిసిరోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామని ఇళ్ల ముందు మెట్లు ఇతర నిర్మాణాలు జేసిబిలతో తొలగించారు. ఇప్పటిక వరకు మళ్లీ ఆ వీధివైపు మున్సిపల్ అధికారులు సైతం తిరిగి చూడలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో ఇళ్లలోకి వెళ్లాలంటే స్థానికులు నానాయాతన పడుతున్నారన్నారు. వృద్ధులు, చిన్నారుల పరిస్థితైతే మరింత కష్టంగా మారిందని స్థానికులు తెలిపారు. డ్రైనేజీలు, రోడ్లువేసి బాగు చేస్తానని ఆశించామని కానీ పురపాలక సంఘం అధికారులు, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో కొత్త కష్టాలు వచ్చిచేరాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. 5వ వార్డు మాజీ కౌన్సిలర్, టిడిపి మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కడ్డిపూడి మహబూబ్‌బాషా శనివారం ఆ ప్రాంతంలో పర్యటించారు. టిడిపిప్రభుత్వంలో తామూ అభివృద్ధి పనులు చేసి చూశామ ని ఎక్కడా ప్రజలకు ఇబ్బందులు కలిగించలేదన్నారు. చేతనైతే అభివృద్ధి పనులు చేసి చూపించాలని, ప్రజలను రెండు నెలలుగా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. డ్రైయినేజీలు, రోడ్లువేస్తామని వైసిపినేతలు మాయమాటలఉ చెప్పి తూతూ మంత్రంగా ఇళ్లముందు మెట్లు పడగొట్టిన తర్వాత పనులు ఆపేసి వెళ్లిపోవడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. 8రోజుల్లోగా 5వ వార్డులోని పెండింగ్ పనులు పూర్తి చేయకపోతే మున్సిపల్ కార్యాలయం ముందు తాను దీక్షలు చేపడతానని ప్రకటించారు.

రాజరాజేశ్వరి ఆలయంలో ధాత్రి హోమం, కార్తీక వనభోజనం

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 09 ప్రభాతవార్త:

ఆలయంలో హోమం నిర్వహిస్తున్న దృశ్యం...

మండల పరిధిలోని బొమ్మక్కపల్లి గ్రామం వద్ద వెలసిన శ్రీ రాజరాజేశ్వరి దేవి ఆలయంలో శనివారం ధాత్రి హోమం మరియు కార్తీక వనభోజనం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్వకులసాలి సమాజం(చేనేత), శ్రీ పాండురంగస్వామి యువజన సంఘం, శ్రీ రుక్మిణి మహిళా మండలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్తీక దామోదర నారాయణస్వామి ధాత్రి హోమం చేపట్టారు. ఉసిరి చెట్టుకు, రాజరాజేశ్వరి దేవికి పూజలు నిర్వహించారు. అనంతరం మహామంగళహారతి, తీర్థప్రసాద వినియోగం, కార్తీక వనభోజనం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్వకుల సాలి సమాజ అధ్యక్షులు కాంబ్లే నగేష్ ప్రచురించిన 2024 సంవత్సరపు క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో స్వకుల సాలి సమాజానికి చెందిన ప్రతినిధులు, సమాజ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బిజెపి మండల అధ్యక్షునిగా నరసింహమూర్తి ఎంపిక

లేపాక్షి, డిసెంబర్ 9 ప్రభాతవార్త

నరసింహమూర్తి

లేపాక్షి మండల భారతీయ జనతాపార్టీ అధ్యక్షునిగా ఓబులాపురం నరసింహమూర్తిని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షు లు జిఎం శేఖర్ అధికారిక ంగా నరసింహమూర్తిని పార్టీ మండల అధ్యక్షునిగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ తాను చేసిన సేవలను బిజెపి పార్టీ గుర్తించి రాష్ట్ర అధినాయకత్వం తనను గుర్తించి మండల అధ్యక్షునిగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. తనను మండల అధ్యక్షునిగా ఎన్నుకోవడం పట్ల మరింత బాధ్యత పెరిగిందన్నారు. మండలంలో బిజెపి అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి మెలిసి పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు. తనను బిజెపి మండల అధ్యక్షునిగా నియమించడం పట్ల బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తనకు సహకరిస్తున్న మండల బిజెపి నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

పి.సడ్లపల్లిలో గోపూజ

- కైవారం తాతయ్య రథోత్సవం

లేపాక్షి, డిసెంబర్ 9 ప్రభాతవార్త

రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని పులమతి సడ్లపల్లి గ్రామంలో హిందూపురం పట్టణానికి చెందిన సద్గురు శ్రీయోగి నారాయణ సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ రవిశంకర్, డాక్టర్ మహేష్‌కుమార్‌ల ఆధ్వర్యంలో శనివారం శ్రీక్షేత్రం కైవారం తాతయ్యకు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం గురుపూజ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గోమాతకు విశేష పూజలు నిర్వహించారు. గ్రామంలో కైవారం తాతయ్య రథోత్సవం కార్యక్రమం భక్తజన సందోహం మధ్య కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోమాతను ఊరేగింపుగా తీసుకువెళుతూ నగర సంకీర్తన కావించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు, భజన బృందాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమాల్లో పెద్దలు నాగరాజు, నారాయణప్ప, రాము, సూరన్నస్వామి, రాజప్పస్వామి, గంగాధరస్వామి, పెద్దఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఎంబిఎ కళాశాల విద్యార్థికి 3 స్వర్ణపతకాలు

గుత్తి, డిసెంబర్ 9 ప్రభాతవార్త

విజేతను అభినందిస్తున్న దృశ్యం

పట్టణంలోని పిఆర్ఆర్ ఎంబిఎ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్య అభ్యసిస్తున్న జయసాయి సుభాష్ అనే విద్యార్థి 3 స్వర్ణపతకాలు సాధించా రు. ఎస్‌కె యూనివర్సిటీ మైదానంలో జరిగిన పోటీల్లో ఇతను పరుగు పందెంలో రెండు స్వర్ణపతాలు, డిస్కస్‌తోలో మరొక స్వర్ణం సాధించారు. దీంతో కళాశాల యాజమాన్యం విద్యార్థిని ఘనంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని వక్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్నకుమార్, శ్రీకాంత్‌రెడ్డి, బాబాఫకృద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

ఊబిచెర్ల మాజీ సర్పంచు మృతి

గుత్తి, డిసెంబర్ 9 ప్రభాతవార్త

మాజీ సర్పంచు మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండలంలోని ఊబిచెర్ల గ్రామ మాజీ సర్పంచు, వైస్ఎంపిపి భర్త అయిన లక్ష్మినా రాయణ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. నెల రోజులుగా కర్నూల్‌లో చికిత్స పొందుతున్న ఆయన అక్కడే మృతి చెందారు. ఆయన మృతి పట్ల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మంజునాథ్‌రెడ్డి, ఎడిసిసి బ్యాంకు మాజీచైర్మన్ పామిడి వీరా, సర్పంచు చిదంబరి, కౌన్సిలర్ వరదరాజులు, తదితరులు తమ సంతాపాన్ని వక్తం చేశారు. పార్టీ అభివృద్ధికి ఆయన ఎనలేని కృషి చేశారని వారు కొనియాడారు.

పునరుత్పాదకశక్తి వనరులను వినియోగించాలి

గుత్తి, డిసెంబర్ 9 ప్రభాతవార్త

గేట్స్‌లో వక్తలు మాట్లాడున్న దృశ్యం

నాలుగు దశాబ్దాల నుండి ప్రకృతి వాతావ రణంలో నెలకొన్న కాలుష్యం వల్ల ప్రకృతి వాతావరణం కలుషిత మవుతోందని వాటిని నివారించేందుకు పునరుత్పాదకశక్తి వనరులను వినియోగిం చాలని వక్తలు పేర్కొన్నారు. స్థానిక గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం పర్యావరణ మార్పులు, ప్రకృతి వైఫరిత్యాలపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వాతావరణ పరిరక్షణ ప్రచారకర్త నరసింహారెడ్డి మాట్లాడుతూ యువత సమగ్ర ఆలోచన విధానంతో సాంకేతిక విజ్ఞానంతో పరా వ్యవరణను పరిరక్షించాలన్నారు. ప్రకృతి వనం వ్యవస్థాపకులు ప్రసాద్ మాట్లాడుతూ సేంద్రీయ విధానం ద్వారా వ్యవసాయంతో భూములు సారవంతం చేయవచ్చని ఆ దిశగా రైతులు ఆలోచించవచ్చన్నారు. కెమికల్స్ లేని ఆహారపదార్థాలను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ రఘునాథరెడ్డి, కరస్పాండెంట్ వికె పద్మావతి, ప్రిన్సిపాల్ డాక్టర్ సూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు, గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించండి

-13, 22 అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీలో పీఏసీఎస్ డైరెక్టర్ బ్యాళ్ల ప్రసాద్

ఉరవకొండ, డిసెంబర్ 9 ప్రభాతవార్త

అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో ముచ్చటిస్తున్న ఉరవకొండ పీఏసీఎస్ డైరెక్టర్ బ్యాళ్ల ప్రసాద్

పిల్లలు, గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని ఉరవకొండ పీఏసీఎస్ డైరెక్టర్ బ్యాళ్ల ప్రసాద్ సూచించారు. శనివారం ఆయన పట్టణంలోని 13, 22 అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సెంటర్‌కు పిల్లలు ఎంతమంది వస్తున్నారని, సెంటర్ పరిధిలో గర్భవతులు, బాలింతలు ఎంతమంది ఉన్నారు, వారికి పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేస్తున్నారా లేదా, పిల్లల ఆరోగ్య స్థితిగతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్ తదితరాలను పరిశీలించి కాసేపు పిల్లలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా బ్యాళ్ల ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలు అంగన్‌వాడీ కేంద్రానికి తప్పక వచ్చి ఇక్కడ విద్యాభ్యాసం చేసేలా చూడాల్సిన బాధ్యత అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకులపైనే ఉంటుందన్నారు. విధి నిర్వహణలో ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని అప్పగించిన పనిను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యం

-సచివాలయాలకు ఆడుదాం ఆంధ్ర కిట్ల పంపిణీలో ఎంఈఓ హెచ్.ఈశ్వరప్ప

ఉరవకొండ, డిసెంబర్ 9 ప్రభాతవార్త

ఆడుదాం ఆంధ్ర స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేస్తున్న ఎంఈఓ హెచ్.ఈశ్వరప్ప

గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొం దించడంతోపాటు వారి ఆరోగ్యాన్ని మెరుగు పర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందని మండల విద్యాధికారి హెచ్.ఈశ్వ రప్ప అన్నారు. మండలం లోని 19 సచివాలయా లకు శనివారం ఆయన రెండు మెన్ క్రికెట్ కిట్స్, ఒక వాలీబాల్ సెట్, ఆరు షటిల్ రాకెట్స్, ఒకటి షటిల్ నెట్, 3 షటిల్ కాక్ బారెల్స్, రెండు రింగ్స్‌తో కూడిన ఆడుదాం ఆ ంధ్ర కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ హెచ్.ఈశ్వరప్ప మాట్లాడుతూ ఈనెల 15 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 3వ తేదీ వరకు క్రీడా పోటీలు కొనసాగుతాయన్నారు. ఈ పోటీల్లో 15 సంవత్సరాల వయసు పైబడిన ప్రతి ఒక్కరూ పాల్గొనవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా పిరమిడ్ ధ్యానకేంద్రం 30వ వార్షికోత్సవ ధ్యాన సంబరాలు

ఉరవకొండ, డిసెంబర్ 9 ప్రభాతవార్త

అమ్మతొలి దైవం విద్యార్థుల కూచిపూడి నృత్య ప్రదర్శన

పట్టణంలోని లోబ్‌సాంగ్ రాంపా పిరమిడ్ ధ్యాన కేంద్రం 30వ వార్షికోత్సవ ధ్యాన సంబరాలు శనివారం ఘనంగా జరిగాయి. దివంగతులు బ్రహ్మర్షి పితామహ సుభాష్ పత్రీజీ, ధ్యాన కేంద్రం వ్యవస్థాపకులు బ్రహ్మర్షి జి.వెంకటేష్ స్మరించుకొంటూ స్వర్ణమాల పత్రీజీ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు కొనసాగగా ఏఆర్ ఏఎస్పీ ఎ.హనుమంతు, అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ యం.తిమ్మయ్య ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఉదయం ఉరవకొండ స్పిరుచ్యవల్ సొసైటీ ఆధ్వర్యంలో మహాకరుణ శాకాహార ర్యాలీ పట్టణ ప్రధాన వీధుల గుండా పెద్దఎత్తున కొనసాగింది. సాయంత్రం అమ్మ తొలిదైవం సామాజిక సాంస్కృతిక స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో చిన్నారుల సాంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అంతర్జాతీయ ఆధ్యాత్మిక సంస్థ చిన్మయ మిషన్ స్వామి ఆత్మవిదానంద సరస్వతిచే భగవద్గీత ఉపన్యాసం అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్య క్రమంలో జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక తదితర ప్రాంతాల నుండి ధ్యానులు పెద్దఎత్తున హాజరయ్యారు.

ఆసుపత్రుల్లో కాన్పులే సురక్షితం

-పీఎంఎస్ఎంఎ కార్యక్రమంలో డాక్టర్ మనోజ్ఞ

ఉరవకొండ, డిసెంబర్ 9 ప్రభాతవార్త

అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

ఇంటివద్ద కాన్పులు సురక్షితం కాదని ఆసుపత్రు ల్లో కాన్పులే సురక్షితమని డాక్టర్ మనోజ్ఞ అన్నారు. మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీలో శనివారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ (పీఎంఎస్ఎంఎ) కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మనోజ్ఞ మాట్లాడుతూ గర్భవతులు క్రమం తప్పకుండా వైద్యులచే పరీక్షలు చేయించుకోవాలని, నిత్యం పౌష్టికాహారం భుజించాలని సూచించారు. ఆడ, మగ ఇద్దరూ సమానమేనని గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరిత్యా నేరమని పీసీ పీఎన్‌డీటీ చట్టం గూర్చి వివరించారు. ఈ సందర్భంగా సిబ్బంది గర్భవతులకు రక్తహీనత నిర్ధారణ పరీక్షలు, బ్లడ ప్రజర్, ఇతరత్రా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ నాగరంగయ్య, సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, ల్యాబ్ టెక్నీషియన్ ఏస్తర్, స్టాఫ్ నర్సులు సరస్వతి, సునీత, జీనతున్నిసా పాల్గొన్నారు.

పంచాయతీలో వేలం వేసిన ఇనుము తుక్కు 6,430 కేజీలు

-పంచాయతీకు రూ.1.49 లక్షలు సమకూరిన ఆదాయం

ఉరవకొండ, డిసెంబర్ 9 ప్రభాతవార్త

తూకం వేయడానికి సిద్ధం చేసిన ఇనుము తుక్కు

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీలో ఈనెల 5వ తేదీన వేలం వేసిన ఇనుము తుక్కు 6,430 కేజీలుగా నమోదైందని పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ తెలిపారు. వేలంలో కేజీ 23.5 రూపాయల ప్రకారం ఇనుము తుక్కును దక్కించుకున్న గుజిరీ వ్యాపారి అబ్దుల్ రహిమాన్ శనివారం సర్పంచ్ మీనుగ లలిత పర్యవేక్షణలో ఇనుము తక్కును తీసుకెళ్లి తూకం వేయించడం జరిగిందన్నారు. మొత్తం 6,430 కేజీల్లో 70 కేజీలు వ్యర్థాలుపోనూ పంచాయతీకు 1,49,460 రూపాయలు ఆదాయం సమకూరిందని కార్యదర్శి వివరించారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని పదిలంగా చూసుకోవాలి..

ధర్మవరం,డిసెంబర్ 9,ప్రభాతవార్త:

కార్యక్రమంలో మాట్లాడుతున్న దృశ్యం

ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని పదిలంగా చూసుకోవాలని ధర్మవరం సైక్లింగ్ అండ్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు (డి సి విసి) తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల కాలేజీ గ్రౌండ్ నందు స్వచ్ఛ మైదాన్ అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసివిసి గౌరవ అధ్యక్షులు గోరకాటి పెద్దారెడ్డి, ముఖ్య అతిథులుగా సిద్ధి రాజేష్, కౌన్సిలర్లు గజ్జల శివ, మాజీ కౌన్సిలర్ ఉడుముల రామచంద్ర డిసివిసి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసివిసి యేక్క ప్రయోజనాలు, విధి, విధానాలు గూర్చి వివరించారు. అనంతరం పాఠశాల గ్రౌండ్ నందు గేట్లు ఏర్పాటు చేయడానికి అయ్యే ఖర్చు 20 వేల రూపాయలను విరాళంగా ఇచ్చిన సిద్ధి రాజేష్‌ను డిసివిసి కమిటీ ఘనంగా సన్మానించారు. తదుపరి సాయి నగర్‌లో గల శిరిడి సాయి సేవా సమితి వారు 100 మందికి అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. థీ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన పాఠశాల ప్రధానోపాధ్యయుడికి ఫజజికల్ డైరెక్టర్‌కు, మున్సిపల్ శాఖ కమిషనర్‌కు, శానిటేషన్ ఇన్స్పెక్టర్, మున్సిపల్ సిబ్బందికి వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి రోజు గ్రౌండ్‌కు వచ్చు క్రీడాకారులు, పాదాచార్యులు, గ్రౌండ్‌ను శుభ్రపరుచుకోవాల్సిందిగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసివిసి సభ్యులు పాల్గొన్నారు.

అట్టహాసంగా భక్త కనకదాసు జయంతి వేడుకలు

- సవితమ్మ బికె సాయిని ఘనంగా ఆహ్వానం పలికిన సర్పంచు మంజునాథ్ గ్రామస్తులు

కనకదాసు జయంతి సందర్భంగా కంబాలపల్లి గ్రామంలో జ్యోతులు మోస్తున్న సవితమ్మ , కనకదాసు జయంతి సందర్భంగా బికె సాయికి ఘన స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

రొద్దం, డిసెంబర్ 9 ప్రభాతవార్త

శనివారం భక్త కనకదాసు జయంతి కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి సవితమ్మ బికె.పార్థసారధి తనయుడు బికె సాయి కళ్యాణ్‌ను సర్పంచు మంజునాథ కులస్తులు గ్రామస్తుల ఆహ్వానించారు. ఈ సందర్భంగా మండల పరిధలోని బిధాని పల్లి గ్రామంలో భక్త క నకదాసు జయంతి తేదేపా నాయకులను వైఎస్ఆర్‌సిపి నాయకులను మండలంలోని కులస్తులను తప్పేట్లతో మేళతాలాలతో టపాసులు పేలుస్తూ ఆహ్వానం పలికారు. అశేష పూజా కార్యక్రమంలో నిర్వహించి వచ్చిన వారందరికీ తీర్థప్రసాదాలు అందించడం జరిగింది. ఉదయాన్నే గ్రామంలోనే మహిళలు యువతులు పురవీధులను గుండా జ్యోతులను మోస్తూ వారి మృక్కులను తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కులస్తులు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యావినాశకర విధానాలు అవలంభిస్తున్న ప్రిన్సిపుల్ సెక్రెటరీ

- ఎపిటిఎఫ్ పూర్వప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్

సమావేశంలోమాట్లాడుతున్న ఎపిటిఎఫ్ పూర్వ ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్ , హాజరైన ఎపిటిఎస్ సంఘం ఉపాధ్యాయులు

కొత్తచెరువు, డిసెంబర్ 09, ప్రభాతవార్త

పాఠశాలల పర్యవేక్షణలో నిర్మాణాత్మకంగా వ్యవహరించాల్సిన ప్రిన్సిపుల్ సెక్రెటరీ ప్రవీణ్‌ప్రకాష్ ఉపాధ్యాయులను, ఉన్నతాధికారులను తూలనాడుతూవిద్యా వినాశకర చర్యలు చేపడుతున్నాడని ఎపిటిఎఫ్ పూర్వ ప్రధనా కార్యదర్శి పాండురంగ వరప్రసాద్ పేర్కొన్నారు. సంస్థాగత కార్యక్రమాలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ సత్యసాయి జిల్లా కౌన్సిల్ సమావేశం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రిన్సిపుల్ సెక్రెటరీగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి విద్యారంగాన్ని ప్రైవేటీకరణవైపు మళ్ళించే విధంగా పాఠశాలల్లో కంటే రాత్రిళ్ళు విద్యార్థులు ఇళ్ళ దగ్గర పర్యవేక్షణలు చేస్తూ ప్రజల్లో ప్రభుత్వ విద్యారంగ గౌరవాన్ని తగ్గిస్తూ మాట్లాడడం ఆక్షేపనీయమన్నారు. 1వ తేదీనే జీతాలు చెల్లించాలని, సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి జిపిఎస్ ప్రతిపాదన తెచ్చారని, ఇది ఉపాధ్యాయులకు ఎంతమాత్రం ఆమోద్యయోగ్యం కాదన్నారు. పాతపెన్షన్ పునరుద్ధరణ చేసేవరకు ఉద్యమబాటను వీడబోమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా విచ్చేసిన రవికుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్‌కుమార్, గౌరవాధ్యక్షులు పి.వి.మాధవ్, అధ్యక్షులు కోడూరు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా చంద్ర, సబ్ కమిటీ సభ్యులుగా రవీంద్రారెడ్డి, బలరాముడు, ఎంజారప్ప, భానుప్రియ, రాజశేఖర్, లతారామకృష్ణ, నాగేశ్వరీ, ఆది, బయన్న, నారాయణ, గంగాధర, రామకృష్ణ, లీలారాణి, మల్లికార్జున, రామదాసు నాయక్, రవిశేఖర్లు, జిల్లా ఆడిట్ కన్వీనర్‌గా వై.నాగభూషణ, ఆడిట్ కమిటీ కో కన్వీనర్‌గా నలుగురు కార్యవర్గ సభ్యులు, ఆరుగురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

190 నెలల డిఎ బకాయి చెల్లించాలి

గుత్తి, డిసెంబర్ 9 ప్రభాతవార్త

పెన్షనర్ నాయకులు మాట్లాడుతున్న దృశ్యం

రాష్ట్రంలో పెన్షనర్లకు రావాల్సిన 190 నెలల డి

03ATP09_03ATP09.qxd 09-12-2023 PM 11:06 Page 1

శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు

భజన, కీర్తనలు చేస్తున్న భూమయ్య గారిపల్లి చెందిన భజన మండలి బృందం

అన్నదాన కార్యక్రమ ఉభయదారు లకు సన్మానిస్తున్న ఆలయ ఈఓ, ఆలయ చైర్మెన్

నల్లచెరువు, డిసెంబర్ 9, ప్రభాతవార్త:
మండల పరిధిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవస్థానం నందు ఆలయ ఈఓ రామాం జినేయులు, ఆలయ చైర్మెన్ దేవరింటి భాస్కర్‌రెడ్డిల ఆధ్వ ర్యంలో కార్తీక మాసం సంద ర్భంగా ఉదయం ప్రత్యేక ఏర్పా టు చేయడం జరిగింది. అనంతరం ఆలయ అర చ్చకులు ఆంజనేయదాస్, ధనుంజయల ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి మంగళ స్నానాలు, పాలా భిషేకం, గంధం, కుంకుమ, తమలపాకులతో ప్రత్యేక పూజలు, సుగంధ ద్రవ్యాల ప్రత్యేక పుష్పాలతో స్వామివారిని అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు స్వామివారి దర్శించుకునేందుకు భక్తి శ్రద్ధలతో క్యూలైన్ లో వేచి ఉండి స్వామివారి దర్శ నం చేసుకొని మ్రొక్కులు తీర్చుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అదేవి ధంగా పులివెందుల భక్త బృందం వారి చే భజన కార్యక్రమాలు నిర్వహిం చారు. కార్తీకమాసం శనివారం సంద ర్భం గా స్వామివారి దర్శనంకు విచ్చే సిన భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి భూమయ్య గారిపల్లి భూమిరెడ్డి, రామచంద్రారెడ్డి, సతీమణి జయదేవమ్మ, వీరి సోదరుడు రాఘ వేందర్‌రెడ్డి, శారదమ్మ, వారి కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవ హరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు సూర్యనా రాయణ, భజన భక్త బృందాలు పాల్గొన్నారు.

శ్రీరంగనాథస్వామికి ఆకుపూజలు

శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త
మండలంలోని ఆలూరుకోన లో శనివారం ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం చివరి శనివారం పురస్క రించుకుని ఉదయం అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామికి అభిషేకాలు, వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక పూజలు, ఆకుపూజలు, అర్చన లు తదితర పూజలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజ నేయస్వామి, శ్రీషిరిడి సాయిబాబా ఆలయాల్లో స్వామి వారికి ప్రత్యేక పూజ లు జరిపారు. భక్తులు ఉదయమే తరలివచ్చి జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం ఆలయ ఆవరణలో కార్తీక దీపాలు వెలిగించారు. హాజరైన భక్తులు అన్నదాన సత్రంలో భోజనా లు చేశారు. ఏర్పా ట్లను ఆలయ కమిటీ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీంలు పర్యవేక్షించారు.

గర్భవతులు క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలి

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

యల్లనూరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త
గర్భవతులు క్రమం తప్పకు ం డా వైద్యపరీక్షలు చేయించు కోవా లని తిమ్మంపల్లి ప్రాథమిక ఆరో గ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ కీర్తన పేర్కొన్నారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధా నమంత్రి మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా హాజరైన 44 మంది గర్భవతులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంత రం గర్భవతులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, జాగ్రత్తలు, సూచనలు తది తర విషయాలను వివరించారు. అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత, తల్లి పాల ప్రాముఖ్యత, రక్తహీనత వల్ల కలిగే నష్టాలు, ప్రభుతాసుపత్రిలో జరిగే ప్రస వాల యొక్క ప్రాముఖ్యత గురించి తెలియచేశారు. రక్తహీనత కలిగిన గర్భ వతులకు ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. కార్ యక్రమానికి హాజరైన వారి కి కెనరా బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న ఆత్మరామ్‌రెడ్డి సొంత ఖర్చుతో భోజన వసతిని కల్పించారు. ఈ కార్ యక్రమంలో పిహెచ్ఎన్ దీనాకుమారి, సూపర్‌వైజర్లు రాము, విజయలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్ హరి, హెల్త్ అసిస్టెంట్ ప్రతాప్‌రెడి ్డ, ఆశాలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ భారతి జన్మదిన వేడుకలు

పేదలకు నిత్యవసర సరుకులను చేస్తున్న టీడీ కేశవరెడ్డి

నల్లమాడ, డిసెంబర్ 09 ప్రభాతవార్త,
ముఖ్యమంత్రి జగన్‌మోహ న్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతీ జన్మదిన వేడుకలను శనివారం నల్లమాడ ఘనంగా జరుపుకు న్నారు. వైఎస్ భారతీ జన్మదిన సంధర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత టిడి క్రిష్ణసు మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో 100 మంది నిరుపేదలకు 5రకాల నిత్యవసర సరుకులను సోదరుడు టీడీ కేశవరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చర్చిలో కేక్‌ను కట్ చేసి బ్రెడ్డు ముక్కలను పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు.
అనంతరం స్థానిక ప్రభుత్వాసు పత్రిలోని రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిట్టు మాట్లాడుతూ సామాజిక సేవలో కలిగే ఆత్మసంతృప్తి ఎందులోనూ పొందలే మని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ తోటివారికి సేవచేయాలనే సద్భుణాన్ని అలవర్చుకొని జీవితాన్ని సార్థకత చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యం ్రకమంలో వైసీపీ యూత్ విభాగం అధ్యక్షులు కోనపల్లి నరసింహారెడ్డి, పొర కల రామాంజి నేయులు, ఏఎన్ చంద్రశేఖరెడ్డి, చిన్నాదేవి, నరేందర్‌రెడ్డి, షంషీర్, ప్రకాష్, గణేష్, లక్ష్మినారాయణ, దావూద్, నంద, శంకర, అశోక్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఎంపిని కలిసిన వడ్డెర్లు



మాజీ ఎంపిని సన్మానించిన దృశ్యం

అమడగూరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త
అమడగూరు మండల వడ్డెర్ల సంఘం అధ్యక్షులు వలిపి కిష్ట ప్ప ఆధ్వర్యంలో శనివారం హిందూ పురం మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలు వా, పూలమాలతో సన్మానించా రు. పార్టీ బలోపేతం గురించి ఎంపి నిమ్మల కిష్టప్ప ఆరా తీసినట్లు తెలిపారు. 2024లో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీగా విజయం సాధిస్తుందని మళ్లీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు రాబోవు రోజుల్లో బాగా కష్టపడి పార్టీ గెలుపు కోసం పనిచే యాలని మాజీ ఎంపి వారికి సూచించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ట్రేడింగ్ కమిటీ సభ్యులు అంగడి అమర, మాజీ ఎంపిపి రామచంద్ర, సీనియర్ నాయకులు వలిపి రామచంద్ర, తదితర నాయకులు పాల్గొన్నారు.

మాలదారులకు కొనసాగుతున్న భిక్ష

భిక్షలో పాల్గొన్న మాలదారులు

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త
కార్తీకమాసం పురస్కరించు కుని శివమాల, అయ్యప్పస్వా మి మాల ధరించిన మాల దారు లకు వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో శివాల యంరోడ్డులోని శ్రీఅయ్యప్ప స్వా మి ఆలయంలో మాలదారులకు భిక్ష ఏర్పాటు చేశారు. మాల దారులు శ్రీ అయ్యప్పస్వామికి అర్చనలు తది తర పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం భిక్షలో పాల్గొన్నారు. హాజ రైన మాలదారులకు రమేష్‌రెడ్డి స్వయంగా భోజనం వడ్డించారు. వందలాది మంది మాలదారులు భిక్షలో పాల్గొన్నారు.

బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ

మేనిఫెస్టో గురించి వివరిస్తున్న జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త
పట్టణంలోని కృష్ణాపురం 6,7 రోడ్లలో శనివారం నిర్వ హించిన బాబు షూరిటీ - భవి ష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆ యన ప్రజలను ఆప్యాయంగా ప లుకరిస్తూ యోగక్షేమాలు, వారి స్థితిగతులు, సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆయన ప్రజ లను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, జె.సి అ నుచరులు, అభిమానులు, జనసేన నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవతోనే ఆత్మసంతృప్తి-టీడీ కిట్టు

నల్లమాడ డిసెంబర్ 09 ప్రభాతవార్త,
సామాజిక సేవలో కలిగే ఆత్మసంతృప్తి ఎందులోనూ పొందలేమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ టిడి క్రిష్ణసుమంత్‌రెడ్డి (కిట్టు) పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ తోటివారికి సేవచేయాలనే సద్భుణాన్ని అలవర్చుకొని జీవితాన్ని సార్థకత చేసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతి జన్మదిన వేడుకలను టిడి క్రిష్ణసు మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక చర్చిలో నిరుపేదల సమక్షంలో జరుపు కున్నారు. ఈ సందర్భంగా నిరుపేదలకు 5రకాల నిత్యవసర సరుకులను సోదరుడు టీడీ కేశవరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం స్థానిక చర్చిలో కేక్‌ను కట్ చేసి బ్రెడ్డు ముక్కలను పార్టీ నాయకులు, కార్య కర్తలకు పంచిపెట్టారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యూత్ విభాగం అధ్యక్షులు కోనపల్లి నరసింహారెడ్డి, పొరకల రామాంజినేయులు, ఏఎన్ చంద్రశేఖరెడ్డి, చిన్నాదేవి, నరేందర్‌రెడ్డి, షంషీర్, ప్రకాష్, గణేష్, లక్ష్మి నారా యణ, దావూద్, నంద, శంకర, అశోక్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కదిరిలో అగ్రిగోల్డ్ బాధితుల సత్యగ్రహ దీక్ష

సత్యగ్రహ దీక్షలో పాల్గొన్న అగ్రిగోల్డ్ బాధితులు

కదిరి టౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త
అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్స్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం కదిరి నియోజకవర్గ అగ్రిగోల్డ్ బాధితులు సత్యగ్రహ దీక్ష చేపట్టారు. నియోజకవర్గ అధ్యక్షులు అప్పర్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో జరిగిన దీక్షకు ఏఐఎస్ఎఫ్, సిపిఐ, టిడిపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అప్పటి ప్రతిపక్ష నేత ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి అగ్రిగోల్డ్ బాధితులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చి మిగిలిన మూడు నెలల కాలంలో డిపాజిట్ల మొత్తాన్ని చెల్లించే బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రిపై ఉందన్నారు. అగ్రిగోల్డ్‌ను పేద ప్రజలు తమ ప్రయోజనల కోసం తమ బిడ్డల వివాహాల కోసమని, చదువుల కోసం, భవిష్యత్తులో ఉపయోగపడుతాయని అగ్రిగోల్డ్‌లో డబ్బులు చెల్లిస్తే కంపెనీ మోసం చేసిందన్నారు. కంపెనీ ఆస్తులను ప్రభుత్వం అటాచ్ చేసుకుందని, వెంటనే ఆస్తులను అమ్మి బాధితులకు డబ్బులు చెల్లించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ బాధిఇతులు మహేంద్ర, గుద్దిరెడ్డి, భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు షానవాజ్, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, తెలుగు యువత ఉపాధ్యక్షులు షాకీరుల్లాఖాన్, మైనార్టీ నాయకులు బాబ్‌జాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆ పోస్టులో కొనసాగేందుకు తీవ్ర ప్రయత్నం...!

చేతకానప్పుడు ఆ పోస్టు ఎందుకు తీసుకున్నావని ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఆగ్రహం - అయినా కూడా కొనసాగేందుకు ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారుల చుట్టు ప్రదిక్షణలు - ఇదీ అనంతపురం జిల్లా విద్యాశాఖ లోని ఓ ఏడి తీరు

అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త
ఆయన ఒక ఏడి. ఆయనకు ఉన్న ఫలంగా జిల్లా అధికారిగా అదనపు బా ధ్యతలు అప్పగించారు. కానీ పైకి మాత్రం తనకు అదనపు బాధ్యతలు వద్దు అని ప్రచారం చేస్తూ....లోలోపలు మాత్రం ఆ పోస్టులో తానే కొనసా గేందు కు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు ఉపాధ్యాయులు చర్చించుకుంటున్నారు.
అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న యం.సాయి రాంకు ఆగస్టు మూడో వారంలో బ్రెయిన్ స్రోక్ రావడంతో ఆయన మెడికల్ లీవ్‌లో ఉన్నారు. అయితే జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ ఏడికి జిల్లా అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఆ శాఖ కమీషనర్ ఆగస్టు నాలుగో వారంలో ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఆ ఏడి అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ అదనపు బాధ్యతలు తనకు వద్దు అని తనను కల వడానికి వచ్చే ఉద్యోగులు, టీచర్లతో పైపైకి చెబుతున్నట్లు సమాచారం. కానీ ఆయన ఆ పోస్టులో తానే కొనసాగేందుకు లోలోపల తీవ్రంగా ప్రయత్నా లు చేస్తున్నట్లు పలువురు ఉపాధ్యాయులు చర్చించుకుంటున్నారు. అయితే ఇటీవ ల ఆ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఆ ఏడికి అద నంగా అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడంలేదని గుర్తించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నీకు చేతకానప్పుడు ఆ పోస్టు ఎందుకు తీసుకు న్నావని మొహం మీదనే అన్నారు. అయితే అప్పుడు విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఇద్దరు ఎంఈవోలు, ఒక పిఎస్‌హెచ్‌ఎంలపై ఆర్టికల్ ఆఫ్ ఛార్జెస్ ఫ్రేమ్ చేశారు.
మరో ఇద్దరు టీచర్లను సస్పెండ్ చేశారు. అయితే ఓ ప్రజా ప్రతినిధి ఒత్తిడితో ఆ ఇద్దరు టీచర్ల సస్పెన్షన్‌ను రెండు రోజుల్లోనే ఎత్తివేశారు. దీనిని ఆ ఏడి అసరాగా చేసుకొని కొన్ని ఉపాధ్యాయ సంఘాల ద్వా రా కొందరు ప్రజా ప్రతినిధుల వద్దకు వెళ్ళి తాను ఆ పోస్టు లో కొనసా గాడానికి సహకరించాలని కోరి లెటర్లు కూడా ఇప్పించుకొని ఆ శాఖ ఉన్నతాధికారులకు పంపిం చినట్లు పలువురు విద్యాశాఖ ఉద్యోగులు, టీచర్లు బహిరం గంగా చర్చించుకుంటున్నారు. అంతే కాకుండా ఆ ఏడి ఆ శాఖ రాష్ట్ర స్థాయి సమావేశాలకు వెళ్ళినప్పుడల్లా అక్కడ కొందరి ఉన్నతాధికారులను కలిసి తాను ఆ పోస్టులో కొన సాగడా నికి సహకరించాలని కోరితే...తన పోస్టుకు ఎలాంటి ధోకా లేదని చెప్పినట్లు ఆయన తన సన్నిహితులతో చెప్పుకుంటు న్నట్లు సమాచారం. ఆ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఆ ఏడి అదనపు బాధ్య తలకు అర్హుడు కాదని చెప్పినప్పటికీ కూడా ఆయనకు ఆ శాఖ రాష్ట్ర కార్యాల యంలోని కొందరు రాష్ట్ర స్థాయి అధికారులు సహకరిస్తుండటం గమనార్హం. దీనిని బట్టి చూస్తే ఆ ఏడి తన అదనపు బాధ్యతలు కోసం ఏ స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. దీనిపై వివరణ అడిగేందుకు ఆ ఏడికి విలే ఖర్లు ఫోన్ చేయగా ఆయన స్పందించలేదు.

జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కాస్మోటిక్ చార్జీలు 1.50 కోట్ల విడుదల చేయాలి

- మెస్ చార్జీలను 1200 నుంచి 1800కు పెంచాలి - జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలి - హాస్టల్ మరమ్మత్తుల కోసం నిధులు విడుదల చేయాలి - జిల్లా వ్యాప్తంగా హాస్టల్ సర్వేలో భాగంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో హాస్టల్ సర్వే - ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు రమణయ్య కుళ్లాయిస్వామి

మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త
జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ సాంఘీక సంక్షేమ వసంత గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా హాస్టల్‌లో సర్వేలో భాగంగా ప్రతిరోజు జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు హాస్టల్ సర్వేలు చేస్తూ హాస్టల్ నిద్రలు చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా అనంతపురం నగరంలో ఈ రోజు డిఆర్‌డిఏ వద్ద ఉన్న ఎస్సీ హాస్టల్‌లో సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు రమణయ్య కుళ్లాయిస్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వ సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులకు గత సంవత్సరం డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు కాస్మోటిక్ చార్జీలు రాష్ట్ర ప్రభుత్వం అందించలేదని తెలిపారు. ఒక్కొ విద్యార్థికి 150 రూపాయలు చొప్పున ప్రతినెల చెల్లించేవారు అలా జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పెండింగ్‌లో ఉన్న కాస్మోటిక్ చార్జీలు 1.50 కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర సహాయ కార్యదర్శి మంజు, నగర నాయకులు పవన్ సామ్యూల్ రారాజు అశోక్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ఏజెన్సీల మాటున కోట్లాది రూపాయలు దండుకుంటున్న ఏజెన్సీలు

... ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం.

కణేకల్లు, డిసెంబర్ 09 ప్రభాతవార్త:
గురుకుల పాఠశాలలో ఏజెన్సీలు కోట్ల కొద్ది రూపాయలు దండుకుంటున్నారని పిడిఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ ఆరోపించారు. శనివారం ఆయన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 13జిల్లాలో పనిచేస్తున్నటువంటి వర్కర్స్ ఆవేదన ఎవరితోనైనా చెప్పితే ఉద్యోగాలు తొలగిస్తామంటూ కొన్ని నెలలుగా జీతాలు ఇవ్వని పరిస్థితి నెలకొందన్నారు. ఇంత జరుగుతున్నా అంబేద్కర్ గురుకుల విద్యాశాఖ అధికారులు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారన్నారు.
2018లో సేవా సుప్రీం, ఎస్ఎస్ఆర్ అనే ఏజెన్సీ కింద సెక్యూరిటి గార్డ్స్, స్లీపింగ్ స్కావెంజర్స్ నిచేస్తారు కానీ ప్రభుత్వ నిబంధనలను ప్రకారం కాంట్రాక్ట్ బేసిక్ కింద గానీ రెగ్యులర్ పోస్టులు కానీ ఏజెన్సీ కింద కానీ వారికి విధుల్లోతీసుకునేటప్పుడు జాయినింగ్ ధృవీకరణ పత్రాలతో పాటు ఈఎస్ఐ, పిఎఫ్, ఉద్యోగ భద్రత కోసమై తెలిపిన వివరాల మేరకు ఇవన్నీ పాటిస్తున్నారన్నారు. కానీ ఈ ఏజెన్సీలు మాత్రం ఇవేమీ పాటించకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారన్నారు. ఏజెన్సీ వారు జీతబత్యాల్లో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఏజెన్సీ నిర్వాహకులు కాంట్రాక్టు ఉద్యోగులపై కోట్లాది రూపాయలు దండుకోవడం తో పాటు ఎవరైనా పై అధికారికి ఫోన్‌చేసినా జాతాలఉ అడుగితే విధుల నుండి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. వీటిపై రాబోవు రోజుల్లో అంబేద్కర్ గురుకుల పాఠశాల సొసైటి సెక్రటరి దృష్టికి, కమీషనర్ దృష్టికి తీసుకెళ్లి తర్వలోనే గురుకుల పాఠవాల వర్కర్స్‌ని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ నాయకులు ఆంజి, మల్లేష్, వంశీ, విజయ్, చిన్న, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

సువార్త ఉజ్జివ కూటమి

మాట్లాడుతున్న ప్రవక్త జోసెఫ్ కాకర

కార్యక్రమానికి హాజరైన క్రిస్టియన్ సోదరులు

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త
యేసుక్రీస్తు జన నంలోకానికి వెలు గులు, ప్రవక్త, జోసెఫ్ కాకర కళ్యాణదుర్గం అగాపే కల్వరి చర్చిలో ఏర్పాటు చేసిన రెండు రోజుల సువార్త ఉజ్జి వకుటలలో ప్రసం గించడానికి విశాఖ పట్నంకు చెందిన దైవజనులు ప్రవక్త జోసెఫ్ కాకర మాట్లాడుతూ.. యేసు క్రీస్తు పుట్టుక లోకానికి వెలుగులు పాపికి రక్షణ ఆయనను వెంబడించి ఆయన మార్గంలో పయనించి పరలోకం చేరాలని సూచించారు. ఈ కార్యక్రమానికి పాస్టర్ స్టువర్ట్ బసవరాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి పాల్గొని ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం చర్చ్ కమిటీ అధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, రోజ్లీ రాజేష్ పాస్టరమ్మ పుష్ప, పాస్టర్స్ రూబెన్, శాంతరాజు, జాన్‌పాల్, సంతోష్, తదితరులు వందలాది మంది విశ్వాసులు పాల్గొన్నారు.

దాతల ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు...

వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న షేక్ మహ్మద్ ఆసీఫ్

నంబులపూలకుంట, డిసెంబర్ 9, ప్రభాతవార్త:
మండల పరిధిలోని గౌకనపల్లి గ్రామానికి చెందిన షేక్ ఇస్మాయిల్ కుమారుడు షేక్ మహమ్మద్ ఆసీఫ్ డెంగ్యూ జ్వరం సోకి చికిత్సకు సరి పడా డబ్బులు లేక ఎవరైనా దాతలు ఆర్థికసహాయం చేస్తారని ఎదురు చూస్తున్నారు. వివరాలలోకి వెళితే గౌకనపల్లి గ్రామానికి చెందిన షేక్ ఇస్మాయిల్ కుమా రుడు షేక్ మహమ్మద్ ఆసీఫ్ గత వారం రోజులగా డెంగ్యూ జ్వరంతో భాదపడుతూ వేలూరు సిఎం సి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. బాధితుడి తండ్రి షేక్ ఇస్మాయిల్ కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిం చుకూంటున్నారు. గత వారం రోజుల నుండి తన కుమారుడు మహమ్మద్ ఆసీఫ్ డెంగ్యూ జ్వ రంతో బాధపడుతుండటంతో వైద్య ఖర్చుల కోసం తనవద్ద ఉన్న నగా, నట్రా అమ్మి ఇప్పటికే దాదాపు రూ.6లక్షల వరకు ఖ ర్చు చేశారు, అయినా తన కుమారునికి నయం కాకుండా వెంటిలేషన్ పైనే చికిత్స పొందుతున్నాడు. తన కుమారుడిని బ్రతి కించుకోవడానికి తండ్రి ఇస్మాయిల్‌కు ఇంకా రూ. 3లక్షల దాకా డబ్బులు కావాల్సి ఉంటుంది. కానీ వారి వద్ద ఏమాత్రం డబ్బు, ఆస్థి లేదని ఎవరైనా ఆర్థిక సహాయం చేసి నా కొడుకు మహమ్మద్ ఆసీఫ్ ప్రాణాలు కాపాడవలసిందిగా తండ్రి కోరుతున్నాడు.

04ATP09_04ATP09.qxd 09-12-2023 PM 10:59 Page 1

మెగా జాబ్ మేళాతో 330 మందికి ఉద్యోగ అవకాశాలు

రాపా ్తడు, డిసెంబర్ 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని హంపాపురం సమీపాన ఉన్న వెంకటేశ్వర ఇన్స్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ కంపెనీలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల కోసం జాబ్ మేళా నిర్వ హిం చినట్లు కళాశాల కరస్పా ండెంట్ బిబిఆర్.శర్మ, వైస్ చైర్మన్ వెన్నె పూ స రవీంద్రరెడ్డి, చైర్మన్ బివి.

ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎంపికైన విద్యార్థులు

కృష్ణారెడ్డి తెలిపారు. కళాశాల ఎండి వెన్నపూస రమాకాంత్‌రెడ్డి, కళాశాల సిఈఓ ఆనంద్‌కుమార్, ప్రిన్సి పాల్ డా.టి.సూర్యశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. చాలా మంది యువతి యువకులు వారి చదివిన చదువులకు సరైన ఉద్యోగ అవకాశం లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు. అంతేకాక వారి కుటుంబ పోషణ కూడా కష్టంగా ఉంటుంది. అలాంటి సమయంలో ఈ జాబ్ మేలా నిరుద్యోగులకు మంచి అవకాశం అని తెలిపారు. ఈ జాబ్ మేళాకి వివిధ కాలే జీల నుంచి 880 మంది పాల్గొనగా 330 మందికి ఉద్యోగ అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు విద్యార్థులు ఉండే పరిస్థితి విద్యార్థులు ఉండే పరిస్థితి పాల్గొన్నారు.

నేడు కుంచిటీ ఒక్కలిగ కుల బాంధవులు తరలిరండి

విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తున్న నాయకులు

అమరాపురం,డిసెంబర్ 9,ప్రభాతవార్త: మండల కేంద్రమైన అమరాపురం గ్రామం నందు కేంపే గౌడ,బనమయ్య జయంతి కార్యక్రమం ఒక్కలిగ సేవాసమితి,కేంపే గౌడ యూత్ ఆధ్వర్యంలో కుంచిటి ఒక్కలిగ కుల బాంధవుల సహకారంతో భిరీ ఎత్తున జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు.ఒక్కలిగ సేవాసమితి వారి సహకారంతో అమరాపురంలో నిర్మించిన సాయి విద్యానికేతన్ పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేయడం జరిగింది.అందుకు గాను కుల బాధవులు గ్రామాల నుండి ప్రతి ఒక్కరూ నేడు జరగబోయే కార్యక్రమానికి భారీ సంఖ్యలో పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరూ తప్పక తరలివచ్చి ఈ కార్యక్రమాలను జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి టౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరు అయిన చెక్కులను శనివారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి. సిద్దారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆరోగ్యశ్రీలో లబ్ది కానటువంటి వివిధ జబ్బులతో బాధప డుతూ ప్రైవేట్ వైద్య శాలలో చికిత్సలు పొందిన లబ్దిదారులకు రూ.7.95 లక్షల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యల్లనూరు మండలంలో పర్యటించిన మాజీ మంత్రి శైలజానాథ్

గ్రామంలో పర్యటిస్తున్న మాజీ మంత్రి శైలజానాథ్

యల్లనూరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త

మండలంలోని కోడుమూర్తి, పిఎం కొండాపురం, చిలమకూరు గ్రామాల్లో శనివారం మాజీ మంత్రి శైలజానాథ్ పర్యటించారు. ముం దుగా గ్రామాల్లోని ప్రజలను పలు కరించుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడ చూసినా డ్రైనేజి సమస్య వుందని, ఎక్కడ పడితే అక్కడ రోడ్లపై నీరు నిల్వ వున్నా అధికారులు పట్టించు కోలేదన్నారు. మేము అధికారంలో వున్నప్పుడు ఎలా వున్నాయి, ఇప్పుడు ఎలా వున్నాయి అని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఆయన పోటీకి సిద్ధమవుతుండడంతో ప్రజల మద్దతు కూడగట్టేందుకు పర్యటన చేస్తున్నట్లు ఆయన వర్గీయులు తెలిపారు. ఆయన వెంట విష్ణునారాయణ, రామచంద్రయాదవ్, సత్యాలు సతీష్, మల్లి, తదితరులు పాల్గొన్నారు.

17న టిటిసి పరీక్ష

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త

ఈ నెల 17న టిటిసి థియరీ పరీక్ష నిర్వహిస్తున్నట్లు డిఈఓ వి.నాగరాజు, ఏసి గోవిందనాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మ ధ్యాహ్నం 1 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు, 1:00 అలాగే 3:30 గంటల నుంచి 4:30 గంటల వరకు పరీక్షలు మూడు సెషన్స్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత వెబ్‌సైట్ లో విద్యార్థులు వారి యొక్క హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకో వాలన్నారు. పరీక్షా కేంద్రంగా అనంతపురంలో మొదటి రోడ్‌లో ఉన్న శ్రీ పొట్టి శ్రీరా ములు నగర పాలక ఉన్నత పాఠశాలను ఎంపిక చేశామని తెలిపారు. కావున విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్ష కేంద్రంకు హాజరు కావాలని కోరారు.

రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులుగా సింగం సదాశివరెడ్డి నియామకం

అనంతపురం సిటీ, డిసెంబర్ 9 ప్రభాతవార్త

బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా సింగం సదాశి వరెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఉత్త ర్వులు జారీ చేసింది. అనంతపురం నగరానికి చెందిన సింగం సదాశివరెడ్డి, గత మూడు సంవత్సరాలుగా బిజెపి బలోపేతంలో భాగంగా శింగనమల అసెంబ్లీ నియోజకవర్గంలో కీలకంగా పని చేస్తున్నారు. పార్టీకి ఆయన చేస్తున్న సేవలను గుర్తిస్తూ రాష్ట్ర క ౌన్సిల్ సభ్యులుగా రాష్ట్ర నాయకత్వం నియమించింది. ఈ సందర్భంగా సింగం సదాశివరెడ్డి మాట్లాడుతూ.. బిజెపిలో ఒక సామాన్య కార్యకర్తగా నపి చేయాలన్న ఆకాంక్షతో తాను కొనసాగుతున్నానన్నారు. తన సేవలను గుర్తించి ఏకంగా రాష్ట్ర కమిటీలో నియమించడం పార్టీకి మరింత సేవ చేసే అదృష్టంగా తాను భావిస్తున్నానన్నారు. జిల్లాలో బిజెపి బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. తన నియామకానికి కృషి చేసిన జిల్లా రాష్ట్ర నేతలకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలి యజేశారు.

సదాశివరెడ్డి

ఎంఎల్‌సిని పరామర్శించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

ఎంఎల్‌సి శివరామిరెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త

ఎంఎల్‌సి వై.శివరామిరెడ్డిని శని వారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరె డ్డి పెద్దారెడ్డి పరామర్శించారు. అనా రోగ్యం కారణంగా ఎంఎల్‌సి సతీమణి ఉమా మృతి చెందిన విష యం తెలిసిందే. దీంతో ఎమ్మెలే కేతిరెడ్డి పెద్దారెడ్డి వజ్రకరూరు మం డలం కొనకొండ్లలోని ఎంఎల్‌సి వై.శివరామిరెడ్డి నివాసా నికి చేరుకుని ఆయనను పరామర్శించి కుటుంబసభ్యులను ఓదార్చారు.

జగనన్న గోరుముద్ద పథకం ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

- ఫుడ్ అడ్వైజరీ కమిటీ మెంబర్ లక్ష్మణ్‌కుమార్

గురుకుల పాఠశాలలో పనులను పరిశీలిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త

శనివారం రావులపాడు గురుకుల పాఠశాలను సందర్శించిన ఫుడ్ సేఫ్టీ అడ్వైజరీ లక్ష్మణ్ కుమార్ ఈ సంద ర్భంగా ఆయన విద్యార్థులను భోజన వసతుల గురించి అడిగి తెలుసుకు న్నారు. భోజనం తయారీ విధానా న్ని దగ్గరుండి పరిశీలి ంచి శుభ్రత పాటించాలని మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని జగనన్న గోరుముద్ద పథకం ఎక్కడ నిర్వీర్యం కాకూడదని వార్డెన్‌కి సూచించారు. పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని ఆయన చెప్పుకొచ్చారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకుల దృశ్యం

అనంతపురం క్లాక్‌టవర్ ,డిసెంబర్ 9,ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతా పరెడ్డి ఆదేశాల మేరకు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఠనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు కాపు గాజుల వాసు,వడ్ల ఆంజనేయులు,జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమామ్, ఉరవకొండ అమర్నాథ్,ఎస్సీ సెల్ నాయకులు మురళి,నగర మైనార్టీ అధ్యక్షు లు శర్మాస్ వలి,బి.రామాంజనేయులు,రాజీవ్ కాలనీ ప్రసాద్ రెడ్డి,జాకీర్, జాఫర్ తదితరులు సోనియా గాంధీ జన్మదిన కార్యక్రమంలో పాల్గొని, సోని యా గాధ్ఆ ఆయురారోగ్యలను భగవంతుడు ప్రసాధించాలని కోరడం జరిగగి ంది.థసోనియా గాంధీ పార్టికి చేసిన సేవలను గుర్తించి అడుగుజాడల్లో ఉంటూ కాంగ్రెస్ పార్టీ జలోపేతం చేయాలని పార్టీ నాయకులు,కార్యకర్తలు ఐక్యమత్యంగా ఉంటూ పార్టీని అభివృద్ధి చేయాలని తెలిపారు.

పండ్ల అలంకరణలో దర్శనమిచ్చిన అయ్యప్ప

- శరణు ఘోషతో మార్మోగిన కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయం అయ్యప్ప దేవాలయం

- 41 రోజులపాటు అన్నదాన సేవ

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త

నగరంలోని మొదటి రోడ్డు కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయం అయ్యప్ప దేవాలయంలో శనివారం అయ్యప్పస్వామి శరణు ఘోషలతో మారో ్మగింది. స్వామి వారికి వివిధ రకాల పండ్లతో ప్రత్యేకంగా అలంకరిం చారు. దీంతో స్వామివారు ఆకర్షణీయంగా దర్శనమిచ్చారు. స్వామి వారి భక్తి పాటలతో ఆలయం దద్దరిల్లింది. ఈ సందర్భంగా గురుస్వామి లక్ష్మిరెడ్డి, శ్రీనివాసులు, ఆంజినేయులు, వెంకటరమణ, రామదాసు స్వాములు మాట్లాడుతూ.. నవంబర్ 16వ తేది నుంచి ఈ నెల 26వ తేది వరకు 41 రోజులపాటు అయ్యప్ప సన్నిధానంలో అన్నదాన సేవా కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ నెల 15వ తేది నుంచి అయ్యప్ప స్వామి వారి బ్రహ్మో త్సవాలు మొదలై 20వ తేది ముగుస్తాయని, 16వ మహా కలశం పడి పూజ కార్యక్రమం దేవాలయంలో నిర్వహిస్తునట్లు చెప్పారు. అంతేకాకుండా అయ్య

పండ్ల అలంకరణలో దర్శనమిస్తున్న అయ్యప్ప స్వామి

స్వామివారిని దర్శించుకుంటున్న అయ్యప్ప మాలధార భక్తులు

ప్ప స్వామి గ్రామ ఉత్సవం అంగ రంగ వైభవంగా జరుగుతుందని, ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పుర వీధు లు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వా ములు గుజ్జల లక్ష్మణ్, ఎఎంసి శ్రీనివాసులు, మహేష్, ఆనందరెడ్డి, రాజశేఖర్, మాధవి లత తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఎన్నికలకు సంసిద్ధం కావాలి.. ఆల్ మేవా

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త

ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వె ల్ఫేర్ అ సోషియేషన్ (ఆల్‌మేవా) రాష్ట్రస్థా యి నూతన కార్యవర్గం ఏర్పాటుకు సంబంధించి ఈ నెల 25న కర్నూల్‌లో జరగ నున్నందున ఉమ్మడి జిల్లాలో పని చేస్తున్న ముస్లిం మైనార్టీ క్రిష్టియన్ ఉద్యోగులు సంసిద్ధులై హాజరు కావాలని జిల్లా ఆల్ మేవా అధ్యక్షులు వై.షేక్ షావలి కోరారు. శనివారం ఉదయం అనంతపురం కలెక్టరేట్ ఎదురుగా ఉన్న జిల్లా ట్రెజరరీ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఆల్ మేవా జిల్లా కార్యవర్గ సమా వేశం జరిగింది. తొలుత నంద్యాలలో ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో రూ.12 కోట్ల వ్యయంతో 6 నూతన ఉర్దూ జూనియర్ కళాశాల, మైనార్టీ వసతి గృహం, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, సద్భావన బిల్డింగ్, ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ విద్యార్థినీ, విద్యార్థుల నూతన భవనాల నిర్మాణానికి కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ఆల్ మేవా సం ఘం తరపున ప్రత్యేక కృతజ్ఞ త లు, ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ముస్లిం మైనార్టీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమ స్యలపై చర్చించారు. ఈ సమా వేశంలో రాష్ట్ర సహాధ్యక్షులు ఫక్ర ద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఫరూక్ అహ్మద్, కోశాధికారి

మాట్లాడుతున్న షేక్‌షావలి

దౌలా, ఉపా ధ్యక్షులు జిలాన్, అశ్ఫ్ అలీ, ఏఎం బాషా, అన్వర్ అబ్దుల్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా వైసీపీ ఆవిర్భావం

- రాబోవు ఎన్నికల్లో ప్రతిపక్షాల అడ్రస్ గల్లంతు 175కి 175 స్థానాలు వైసీపీవే

- కట్టెపోగు బసవరావు పాదయాత్రకు ఎంపీపీ భోగాతి ఘనస్వాగతం

పామిడి, డిసెంబర్ 09 ప్రభాతవార్త

ప్రజలకు అండగా వైసీపీ ఆవిర్భవించిందని పార్టీ అధినేత, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తూ సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా ప్రజల ధరికి చేరుస్తుండటం ద్వార వారంతా సుభిక్షంగా ఉన్నారని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి పేరొన్నా రు. ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కార్యక్రమానికి మద్దతుగా ఇదుపులపాయ నుండి ఇచ్చాపురం వరకూ కట్టెపోగు బసవరావు చేపట్టిన పాదయాత్ర శనివా రం పామిడికి చేరుకోగా గజరాంపల్లి వద్ద ఎంపీపీ భోగాతి మురళీ మోహన్‌రెడ్డి ఘనస్వాతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నతోనే ప్రజాభ్యున్నతి సాధ్యం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు 100 శాతం నెరవేరుస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకా లను అమలు చేస్తున్న జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం గర్వకారణం అని తెలియజేశారు. రాష్ట్రంలో రాబోవు ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీల అడ్రస్‌లు గల్లం తు అవుతాయని 175కి 175 స్థానాలను వైసీపీ కైవసం చేసు కుని తిరుగులేని శక్తిగా ఆవిర్భ విస్తుందని ఎంపీపీ భోగాతి ము రళీ మోహన్‌రెడ్డి జోస్యం చెప్పా రు. ఈకార్యక్రమంలో వైసీపీ కిసాన్‌సెల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రె టరీ బెల్లాల రమణారెడ్డి, నాయ కులు తంబళ్ళపల్లి

.కట్టెపోగు బసవరావు పాదయాత్రకు స్వాగతం పలుకుతున్న ఎంపీపీ భోగాతి

వెంకట్రామిరెడ్డి, రామేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

3 గోల్డ్ మెడల్స్ సాధించిన గుత్తి పిఆర్ఆర్ కాలేజ్ విద్యార్థి..

గోల్డ్‌మెడల్స్ సాధించిన విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల ప్రతినిధులు

అనంతపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని పిఆర్ ఆర్ ఎంబిఏ కళాశాల విద్యార్థి ఎస్కేయూనివర్సిటీ నిర్వహిస్తు న్నటువంటి ఆటల పోటీలలో అన ంతపురం ఎస్కేయూ గ్రౌండ్‌లో నిర్వహించిన అథ్లెటిక్ పోటీ లలో పిఆర్ఆర్ ఎంబిఏ కళాశాల మొదటి సంవత్సరం చదువుతున్నటువంటి విద్యా ర్థి జె.జయసాయి సుభాష్ రన్నింగ్‌లో 400 మీటర్స్‌లో ప్రథమస్థానం విజే తగా, 800 మీటర్లలో ప్రథమ స్థానం విజే తగా, అదే విధంగా త్రో డిస్క్‌లో ప్రథమ స్థానం ప్రతిభ కనబర్చడంతో మూడు గోల్డ్ మెడల్స్‌ను సాధించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్నకుమార్ తెలపడం జరిగింది. ఈ సందర్భంగా పిఆర్ఆర్ ఎంబిఏ కళాశాల యాజమాన్యం డాక్టర్ పల్లె కృష్ణ కిషోర్‌రెడ్డి, సింధూర, క్యాంపస్ ఇన్‌చార్జ్ సంపత్‌రెడ్డి, ఎంఆర్ శ్రీకాంత్‌రెడ్డి, గోల్డ్ మెడల్ సాధించినటువంటి విద్యార్థికి అభినందనలు తెల పడం జరిగింది. అదే విధంగా క్రీడా రంగంలో విద్యార్థులను ఉన్నత భవిష్య త్తు కోసం తీర్చి దిద్దుతున్నటువంటి పిటి రవికుమార్‌ని అభినం దించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్ఆర్ ఎంబిఏ కళాశాల ప్లేస్‌మెంట్ ప్రతినిధి బాబా ఫక్ర ద్దీన్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

యువజన విభాగం జిల్లా అధ్యక్షులుగా నాగార్జున

అనంతపురం,

డిసెంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘానికి చెందిన యువజన విభాగం జిల్లా అధ్యక్షులుగా నల్ల పోతుల నాగార్జునను నియమించినట్టు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోయ డాక్టరు విక్రంనాయుడు తెలిపారు. ఈ మేరకు శనివారం నియామక ఉత్తర్వు లను నాగార్జు నకు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎపివిబిఎస్ యూత్ వింగ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించామని, ఆయ న మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేసి సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు. సమాజ ఐక్యత, అభివృద్ధి, సాధి కారత అనే లక్ష్యం కోసం పోరాడాలని అన్నారు. ఎపివిబిఎస్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులుగా నియమితులయిన నల్లపోతుల నాగార్జున మాట్లాడు తూ రాష్ట్ర నాయకత్వం తమపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతలను శక్తివంచన లేకుండా నిర్వర్తిస్తానని అన్నారు. రాష్ట్ర నాయకుల సూచనల మేర కు సంఘాన్ని బలోపేతం చేసేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. జిల్లా వ్యా ప్తంగా సంఘాలను ఏర్పాటు చేసి సమాజ ఐక్యత, అభివృద్ధి, సాధికారత అనే లక్ష్యం కోసం పోరాడుతానని తెలిపారు. బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు.

నాగార్జున

ముస్లిం పురోభివృద్ధి టిడిపితోనే సాధ్యం

- ముస్లిం మైనార్టీ నాయకులు

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త

ముస్లిం మైనార్టీల అభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యమని జిల్లా మైనార్టీ సీనియర్ నాయకులు సాలార్ బాషా పేర్కొన్నారు. శనివారం అనంతపురం అర్బ న్ పార్టీ కార్యాలయంలో మీడి యా సమావేశంలో జిల్లా మైనార్టీ సీని యర్ నాయకులు సాలార్ బాషా, జేయం బాషా, సైబుద్దీన్, అజీజ్, రఫీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముస్లింలపై దాడులు పెరిగి పోయాయని, ఇటీవల ధర్మవరంలో చేనేత కార్మికుడు ఇలాయాజ్ దాడి చేయడం, రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు జరుగుతు న్నాయ న్నారు. రాష్ట్రంలో టిడిపి ప్రభు త్వంలో ముస్లింల అభివృద్ధికి అనేక పథకాలు చేపట్టడం జరిగిందని, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పథకాల న్నిటినీ రద్దు చేసిందన్నారు. నగరంలో అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి మసీ దుల నిర్మాణానికి, ముస్లింల అభివృద్ధి కృషి చేశారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని ముస్లింల అభివృద్ధికి టీడీపీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త

నగరంలోని పలు డివిజన్లలో బా బు షూరిటీ భవిష్యత్తుకు గ్యారె ంటీ కార్యక్రమం నిర్వహించారు. శనివా రం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశా ల మేరకు 44, 2వ డివిజన్లలో బాబు షూరి టీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్ర మంలో భాగంగా ప్రజలకు సూ్పర్ సిక్స్ పథకాల గురించి వివరిం చి గ్యారెంటీ బాండ్లను అందించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ వన్నూరప్ప, యూనిట్ ఇన్‌చార్జ్ రామునాయక్, 44వ డివిజన్ అధ్యక్షులు గడ్డం మహేష్, 60వ బూత్ ఇన్‌చార్జ్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

10-12Pg5exHNWMJQE:Layout 1 10/12/23 10:55 PM Page 1

కొవ్వొత్తుల ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

ఆరుగురు మృతి!

10 మందికి తీవ్ర గాయాలు

ముంబయి, డిసెంబరు 9: మహారాష్ట్రలోని పింప్రి చించ్వాడ్‌లో గల ఒక కొవ్వొత్తుల తయారీ కర్మాగారంలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో ఆరుగురు మృతిచెందారు. 10 మంది గాయపడ్డారు. ఈ సమాచారాన్ని ఓ అధికారి మీడియాకు తెలియజేశారు. పింప్రి, చించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శేఖర్‌సింగ్ ఈ ఉదంతం గురించి మీడియాతో మాట్లాడుతూ తల్వాడేలో గల కొవ్వొత్తుల ఫ్యాక్టరీలో మంటలు సంభవించినట్లు అగ్నిమాపక శాఖకు సమాచారం అందింది. ఈ కర్మాగారంలో పుట్టినరోజు వేడుకల్లో ఉపయోగించే కొవ్వొత్తులను తయారు చేస్తుంటారని ఆయన తెలిపారు.

అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివే శారని, ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదన్నారు. పింప్రి చించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సెల్ అధికారి ఒకరు మీడియాతో మాట్లాడుతూ యూనిట్ యజమాని సంఘటన గురించి అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారని, ఆతర్వాత వారు సంఘ టనా స్థలానికి చేరుకుని, మంటలను అదుపుచేసి, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారన్నారు. ప్రమాదంలో ఆరు మృతదేహాలు పూర్తిగా కాలిపోయాయని, వాటిని గుర్తించడం కష్టంగా మారిందన్నారు. ప్రమాదంలో మరో 10 మందికి తీవ్ర గాయాలయ్యాయని ఆయన చెప్పారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించామన్నారు.

పాక్ సరిహద్దుల్లో డ్రోన్ కూల్చివేత

ఫిరోజ్‌పూర్ (పంజాబ్), డిసెంబరు 9: పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ జిల్లా మబోక్‌గ్రామంలో పాకిస్థాన్‌కు చెందిన ఒకడ్రోన్‌ను సరిహద్దుభద్రతా దళం కూల్చివేసింది. ఈ డ్రోన్ చైనాలో తయారయినట్లు బిఎస్ఎఫ్ గుర్తించింది. కూల్చివేసిన డ్రోన్‌తో చిన్న పార్శిళ్లు రవాణాచేయవచ్చని బిఎస్ఎఫ్ తెలిపింది. పక్కా నిఘావేగుల సమాచారంతో డ్రోన్‌కోసం తనిఖీ ప్రారంభించామని డ్రోన్‌ను గుర్తించిన వెంటనే కూల్చివేసామని అన్నారు. పంజాబ్‌కు డ్రగ్స్ సరఫరాచేసేందుకు డ్రోన్ల ద్వారా పాకిస్థాన్‌నుంచి ఇప్పటికే చాలా ప్రయత్నాలు జరిగాయని డ్రోన్‌ల ద్వారా డ్రగ్స్ స్మగ్లింగ్ అనేది పెద్ద సమస్యగా మారిందని బిఎస్ఎఫ్ అధికారులు చెపుతున్నారు. వారం రోజులక్రితమే పాకిస్థాన్‌కు చెందిన ఒకడ్రోన్‌ను బిఎస్ఎఫ్ పంజాబ్‌పోలీసులు సంయుక్త ఆపరేషన్‌లో కూల్చివేసారు.

44 ప్రాంతాల్లో ఎన్ఐఎ దాడులు

ఐసిస్ కుట్ర కేసులో 13 మంది అరెస్టు

న్యూఢిల్లీ, డిసెంబరు 9: ఐసిస్ కుట్ర కేసుకు సంబంధించి మహారాష్ట్ర, కర్ణాటకలోని 44 ప్రాంతాల్లో ఏకకాలంలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) దాడులు ప్రారంభించింది. శనివారం తెల్లవారుజాము నుంచి నిర్వహిస్తోన్న ఈ దాడుల్లో 13 మంది నిందితులను అరెస్టు చేసింది. ఐసిస్ కుట్ర కేసులో భాగంగా మహారాష్ట్రలోని పుణె, ఠాణె, మీరా భయాందర్‌తోసహా పలు ప్రాంతాల్లో ఎన్ఐఎ ఈ సోదాలు చేపట్టింది. మరోవైపు కర్ణాటకలోనూ ఈ దాడులు కొనసాగుతున్నాయి. పుణెలో రెండు చోట్ల, ఠాణెలో 40చోట్ల, కర్ణాటకలో రెండు ప్రాంతాల్లో ఈ సోదాలు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, పుణె ఐసిస్ మాడ్యుల్ కేసులో కీలక నిందితులైన షానవాజ్‌లను ఢిల్లీలో అరెస్టు చేసిన విషయం విదితమే. అతడి వద్ద నుంచి ఐఇడిలను తయారు చేసేందుకు ఉపయోగించే పలు రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఈ కేసుతో సంబంధమున్న వారందరినీ పట్టుకునేందుకు ఎన్ఐఎ అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టారు. పుణె మాడ్యూల్ కేసుతో సంబంధమున్న మరో ఏడుగురిని ఎన్ఐఎ అరెస్టు చేసి గత నెలలో ఛార్జిషీట్ దాఖలు చేసింది. నిందితులు ఉగ్ర ముఠాలను ఏర్పాటు చేసి నిధు లను సేకరిస్తున్నారని పేర్కొంది. వారినుంచి మారణాయుధాలు, ఐఇడి, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

రెండేళ్లలో 5లక్షల కోట్ల ఆర్థికవ్యవస్థ!

న్యూఢిల్లీ, డిసెంబరు 9: భారత్ మరో రెండేళ్లలో ఐదు లక్షల కోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారుతున్నదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. ఉత్తరాఖండ్ గ్లోబల్‌ఇన్వెస్టర్స్ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతివిభాగంలోను భారత్ గణనీయంగా అభివృద్ధిచెందిందని, గడచిన దశాబ్దకాలంతోపోలిస్తే తమ ప్రభుత్వ హయాంలో భారీ వృద్ధి నమోదుచేసిందని అన్నారు. మోడీ దూరదృష్టివల్లనే భారత్ అన్నిరంగాల్లోను అభివృద్ధి చెందుతున్నదన్నారు.

వాతావరణ మార్పులు రావాలని ప్రధానిమోడీ ఒక ఉద్యమంగా ప్రచారంచేస్తున్నారని, మేకిన్ ఇండియాతో పెట్టుబడులు భారీగావస్తున్నాయని, ఉత్తరాఖండ్‌లోకూడా అనేకఅవకాశాలున్నాయని అమిత్‌షా చెప్పారు. ప్రపంచ సగటుకు ధీటుగా భారత్ జిడిపి పెరిగిందన్నారు. ఉగ్రవాదరహిత దేశంగా తీర్చిదిద్దేందుకు మోడీ నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. జి20 సదస్సుతో భారత్ దౌత్యనీతి ప్రపంచానికి తెలిసిందని, ఇదొక గొప్ప లక్ష్యసాధన అని ఆయన అన్నారు. దేశ తలసరి ఆదాయం గడచిన పదేళ్లలో రెట్టింపు అయిందని షా అన్నారు. ఇప్పటివరకూ దేశంలో 13.5 కోట్లమంది పేదరికంనుంచి విముక్తి పొందారని చెప్పారు.

ఐఎంఎఫ్, మోర్గాన్ స్టేన్లీ సంస్థలు కూడా భారీ వృద్ధి సాధించిన రేటింగ్స్ ఇచ్చాయన్నారు. జపాన్, జర్మనీలను దాటి భారత్ మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారుతుందని చెప్పారు. ఉత్తరాఖండ్ ఇన్వెస్టర్ల సదస్సుద్వారా రెండు లక్షలకోట్ల పెట్టుబడులు లక్షనయంగాపెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి చెప్పారు. ఇప్పటివరకూ వచ్చిన ఒడంబడికలు మూడులక్షలకోట్లు దాటాయని రెండురోజుల సదస్సులో అనేక మంది ఇన్వెస్టర్లు పాల్గొన్నారన్నారు. పెట్టుడులకు ఉత్తరాఖండ్‌లో అపార అవకాశాలున్నాయని, ఇన్వెస్టర్లు వాటిని వినియోగించుకోవాలని సూచించారు. ఢిల్లీకి సమీపంలో ఉన్న ఉత్తరాఖండ్ అత్యంత శాంతియుత రాష్ట్రమని అన్నారు.

యుద్ధ విమానాలకు ఇకపై డిజిటల్ మ్యాపులు

హెచ్ఎఎల్ కీలక నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 9: ఫైటర్ జెట్లను ఇప్పుడు ప్రధానంగా వేధిస్తున్న సమస్య రూట్ మ్యాప్. గతంలో కెప్టెన్ అభినందన్ వర్తమాన్ రూట్ మ్యాప్ సమస్య వచ్చి దాయాదుల చేతిలో చిక్కుకున్నారు. పైలట్లు కొండ ప్రాంతాల్లో వెళ్తున్నప్పుడు ఈ సమస్య మరీ ఎక్కువగా ఉంటోంది.అయితే ఈ సమస్యకు చెక్ పెట్టనున్న హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ డైరెక్టర్ డికె.సునీల్ తెలిపారు.వీటికి పరిష్కారంగా డిజిటల్ మ్యాప్‌ను త్వరలో అన్ని యుద్ధ హెలికాప్టర్లలో అమర్చనున్నట్లు చెప్పారు. ఇవి కొండ ప్రాంతాల్లో నావిగేట్ చేయడానికి ఉపయోగపడతాయని అన్నారు. పైలట్లు ఎగురుతున్నప్పుడు వారి కాక్‌పిట్ డిస్‌ప్లేలో మ్యాప్‌ను చెక్ చేసుకోగలరని తెలిపారు. తద్వారా తాము ఉన్న ప్రాంతాన్ని, ఫైటర్ జెట్లు వెళ్తున్న దిశను ఈజీగా తెలుసుకోవచ్చన్నారు. 2019 బాలాకోట్ వైమానిక దాడుల సమయంలో శత్రుజెట్‌పై దాడి చేస్తున్న సమయంలో గ్రూప్ కెప్టెన్ అభినందన్ వర్ధమాన్‌కి చెందిన మిగ్ -21కుప్పకూలడంతో ఆయన పాకిస్తాన్ దళాలకు దొరికారు. మూడురోజుల తర్వాత పాక్ ఆయన్ని వదిలిపెట్టింది. ఇటువంటి పరిస్థితులలో డిజిటల్ మ్యాప్‌లు పైలట్ దిశను కోల్పోకుండా, సరిహద్దులో మరింత అప్రమత్తంగా ఉండేందుకు సహాయపడతాయని భావిస్తున్నారు.

భారత యుద్ధ విమానాల్లో డిజిటల్ మ్యాప్‌లను అమర్చే ప్రక్రియ కొనసాగుతోంది.“మ్యాప్2డి, 3డి టెక్నాలజీలో అందుబాటులో ఉంటుంది. పైలట్లు కొండ ప్రాంతంలో ఉంటే ముందుగానే అప్రమత్తం చేస్తుంది. దీంతో ఎత్తైన కొండ ప్రాంతాల్లో సంభవించే ప్రమాదాలు తగ్గుతాయి. డిజిటల్ మ్యాప్ శత్రు సైనిక స్థావరాలు, వాయు రక్షణ వ్యవస్థల గురించి కూడా తెలియజేస్తాయి. వీటిని ప్రతి విమానంలో అమర్చుతాం. దాని హార్డ్‌వేర్ సాఫ్ట్‌వేర్ అన్నీ భారత్‌లోనే తయారు చేశార్లు అని సునీల్ తెలిపారు. డిజిటల్ మ్యాప్‌లు రక్షణ రంగంలో స్వయం ప్రతిపత్తిని పెంచడానికి భారత్‌లో రూపొందించి, ఉత్పత్తి చేస్తున్నారు. అన్ని యుద్ధ విమానాల్లో వీటిని అమర్చనున్నట్లు వెల్లడించారు.

తుఫాన్ బాధితులకు రూ. 6వేలు సాయం

పరిహారాలుకూడా పెంచిన తమిళ సిఎం స్టాలిన్

చెన్నై, డిసెంబరు 9: మిచౌంగ్‌తో పూర్తిగా దెబ్బతిన్న కుటుంబాలకు తాత్కాలిక సాయం కింద తమిళనాడుముఖ్యమంత్రి ఒక్కొక్కకుటుంబానికి ఆరువేల రూపాయలు చొప్పున ఆర్థికసాయం ప్రకటించారు. అన్ని తుపానుపీడిత ప్రాంతాల్లో చౌకధరల దుకాణాలద్వారా పంపిణీజరుగుతుందని ఆయన అన్నారు. శనివారం కేబినెట్‌తో నిర్వహించిన అత్యున్నతస్థాయి సమావేశంలో ఈనిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా తుపానుకారణంగా మరణించిన వారి కుటుంబాలకు ప్రస్తుతం ఉన్న నాలుగు లక్షల పరిహారాన్ని ఐదు లక్షల రూపాయలకు పెంచుతున్నట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ఇందుకు సంబంధించి ఒక ప్రకటన కూడా విడుదలచేసింది. దెబ్బతిన్న గుడిసెలు మరమ్మతులు చేయించుకునేందుకు ఒక్కొక్క కుటుంబానికిఎనిమిది వేలరూపాయలు చొప్పున సాయం చేయాలని నిర్ణయించారు. ఈసాయం ఇప్పటివరకూ ఐదు వేల రూపాయలు మాత్రమేంది. ఇందుకు సంబంధించి సమగ్ర మార్గదర్శకాలను విడుదలచేయడంజరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివరించారు. ఆర్థికసాయం లబ్దిదారుల ఎంపిక జాబితాల రూపకల్పనతోపాటు మార్గదర్శకాలు విడుదలచేస్తామని ఆర్థికశాఖ కార్యదర్శి ఉదయచంద్రన్ వివరించారు. సమావేశంలో పంటనష్టపరిహారం ఇప్పటివరకూ ఉన్న 13,500 రూపాయలను 17 వేల రూపాయలకు పెంచారు. హెక్టారుకు ఈ మొత్తం అందుతుందని వివరించారు. 33శాతం పంటలు పూర్తిగా దెబ్బతిన్నయని పరిహారం ఇతర పంటలు, చెట్లు వంటి వాటికి హెక్టారుకు 22,500 చొప్పున అందచేయాలని నిర్ణయించారు. ఆరుతడిపంటలకు ఇపుడిసునతన్న 7410 రూపాయలను 8500కు పెంచారు. ఆవులు, గేదెలు 37,500కు పెంచారు. పశుసంపద నష్టపోతే వారికి ఈ నష్టం అందుతుందన్నారు. అలాగే పౌల్ట్రీఫార్మ్స్, మేకలు నష్టపోతే వారికి మూడు వేలవరకూ ఇచ్చే పరిహారం నాలుగువేలకు పెంచారు. ఇక మత్స్యకారులకు జరిగిననష్టానికి 50 వేల వంతున సాయం అందుతుంది. పాక్షికంగా నష్టపోయిన పడవలకు 15 వేల రూపాయలు ఇస్తారు. పూర్తిగా నష్టపోయిన వల్లమ్ టైప్ పడవలకు లక్షరూపాయలుగా పరిహారం చెల్లిస్తారు. అదేవిధంగా మెకనేజ్డ్ పడవలకు పూర్తిగా నష్టపోతే ఐదులక్షలపరిహారాన్ని 7.5 లక్షలకు పెంచారు. వలలు దెబ్బతింటే 15 వేల రూపాయలు చెల్లిస్తారని స్టాలిన్ సమావేశంలో వెల్లడించారు.

ప్రతిష్ఠాపనకు అయోధ్య ముస్తాబు

అందంగా చిత్రీకరిస్తున్న రామాయణ కాలంనాటి ఘట్టాలు!

అయోధ్య, డిసెంబరు 9: విగ్రహ ప్రతిష్ఠాపన వేడకలకు అయోధ్య రామయ్య ఆలయం ముస్తాబవుతున్నది. జనవరి 22న శ్రీరామ జన్మభూమి దేవాలయంలో ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం జరుగనున్నది. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొననున్నారు.ఆలయ పునరుద్ధరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.యూపీ ప్రభుత్వం సర్వాంగ సుందరంగా ఆలయాన్ని తీర్చిదిద్దుతున్నది. శ్రీరామ జన్మభూమి ఆలయాన్ని కలిపే ప్రధాన మార్గాలన్నింటిలో రామాయణ కాలంనాటి కీలకమైన ఘట్టాలను అందంగా చిత్రీకరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సిఎం యోగి ఆదేశాల మేరకు అయోధ్య డెవలప్‌మెంట్ ఆథారిటీ రామజన్మభూమి ఆలయానికి వెళ్లే అన్ని ప్రధాన రహదారుల గోడలపై కళాఖండాలను అలంకరించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. రామాయణ ఇతిహాసాలకు సంబంధించిన చిత్రాలతో అయోధ్య నగరాన్ని సుందరీకరించనున్నారు. టెర్రకోట కళాఖండాలు తొమ్మిది అడుగుల ఎత్తు,20 అడుగుల వెడల్పుతో ఉండనున్నాయి. టెర్రకోట మ్యూరల్ ఇనిషియేటివ్ అయోధ్య డెవలప్‌మెంట్ హిస్టారిక్ సిటీ సర్క్యూట్స్, హెరిటేజ్ యొక్క వ్యూహానికి అనుగుణంగా ఉంటాయని అధికారులు పేర్కొన్నారు. టెర్రకోట కళాఖండాలు తొమ్మిది అడుగుల ఎత్తు, 20 అడుగుల వెడల్పుతో 50కిపైగా కుడ్య శిల్పాలు, మ్యూరల్ పెయింటింగ్స్ ఉండనున్నాయి. వీటిని రామాయణ ఘట్టాల ఆధారంగా తీర్చిదిద్దనున్నారు. నదీ గర్భంలోనుంచి సేకరించిన నాణ్యమైన బంకమట్టిని మాత్రమే ఇందుకు వినియోగించనున్నారు. ఇదిలా ఉండగా.. జనవరి22 మధ్యాహ్నం 12.20 గంటలకు మృగశిర నక్షత్రంలో అభిజిత్ ముహూర్తంలో అయోధ్య రామయ్య విగ్రహానికి ప్రధాని మోడీ చేతుల మీదుగా ప్రాణప్రతిష్ఠ జరుగనున్నది. నాలుగు దశల్లో వేడుకలను నిర్వహించనున్నారు. తొలిదశలో కార్యాచరణ సిద్ధం చేస్తారు. రెండో దశలో 10 కోట్ల కుటుంబాలకు రామయ్య అక్షింతలు, రాంలాల చిత్రం కరపత్రం అందజేస్తారు. మూడో దశలో జనవరి 22న దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహించనున్నారు. నాల్గో దశలో జనవరి 26 నుంచి భక్తులకు అయోధ్య రామయ్య దర్శనం కల్పించనున్నారు.

గాజాపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం

న్యూయార్క్, డిసెంబరు 9: ఇజ్రాయెల్-హమాస్ మధ్య భీకరపోరు సాగుతోంది. ఈ దాడులతో గాజాలోని సామాన్య ప్రజల బతుకు ఛిద్రమవుతోంది. ఈ క్రమంలో గాజాలో తక్షణమే కాల్పులు విరమణ జరగాలని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి డిమాండ్‌ను అమెరికా వ్యతిరేకించింది. అందుకోసం తన వీటో పవర్‌ను ఉపయోగించింది. గాజాలో తక్షణమే కాల్పుల విరమణ కోసం భద్రతా మండలిలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రతిపాదించిన ముసాయిదాకు 13 మంది అనుకూలంగా ఓటేశారు. బ్రిటన్ ఓటింగ్‌కు దూరం జరిగింది. గాజాలో మానవతా సంక్షోభ నివారణ నిమిత్తం ఇటీవల ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటోనియా గుటెరస్ అసాధారణ అధికారాన్ని ఉపయోగించారు. యుఎన్ ఛార్టర్‌లోని ఆర్టికల్ 99ను ప్రయోగించారు. ఈ ప్రత్యేక అధికారంతో అంతర్జాతీయంగా ఆందోళనలను కలిగించే పరిస్థితుల్లో భద్రతా మండలిని సమావేశపరచవచ్చు. దీనిలో భాగంగా సమావేశమైన మండలిలో ఓటింగ్ జరిగింది. అయితే మండలిలో శాశ్వత సభ్యదేశమైన అమెరికా తన వీటో అధికారంతో తీర్మానాన్ని అడ్డుకుంది. మండలిలో మొత్తం 15 సభ్య దేశాలున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు కాల్పుల విరమణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. అది హమాస్ పుంజుకునేందుకు ఉపయోగపడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయితే గాజాలో పౌరుల రక్షణ కోసం, బందీల విడుదల కోసం యుద్ధంలో స్వల్ప విరామాలకు మాత్రం అమెరికా అనుకూలంగా ఉంది. ఆ దేశ ప్రతినిధి రాబర్ట్ వుడ్ మాట్లాడుతూ, ‘ఈ తీర్మానం వాస్తవికతకు దూరంగా ఉంది. దానివల్ల క్షేత్రస్థాయిలో ఎలాంటి ప్రభావం ఉండదు. ఇజ్రాయెల్, పాలస్తీనా ప్రజలు శాంతిభద్రతల మధ్య జీవించాలని అమెరికా బలంగా కోరుకుంటోంది. అయితే ఈ అస్థిరమైన కాల్పుల విరమణకు అంగీకరిస్తే, హమాస్ మరో యుద్ధానికి ప్రణాళిక రచిస్తుంది.

శాంతిపై, రెండు దేశాల సిద్ధాంతంపై హమాస్‌కు విశ్వాసం లేదు’ అని అన్నారు. ప్రస్తుత ముసాయిదాలో సవరణలు చేయాలని అమెరికా సూచించింది. అక్టోబర్ ఏడున ఇజ్రాయెల్‌పై హమాస్ దాడిని ఖండించాలని డిమాండ్‌చేసింది. ఆ నరమేధంలో 1200 మంది అసువులు బాసారు. 240 మంది బందీలుగా మారారని ఇజ్రాయెల్ వెల్లడించిన విషయం విదితమే. హమాస్ చర్యల పట్ల ఎలాంటి ఖండన లేకపోవడంతో ఓటింగ్‌కు దూరమయ్యామని బ్రిటన్ తెలిపింది.

సూరత్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద ఆఫీస్ కాంప్లెక్స్

17న ప్రారంభించనున్న ప్రధాని మోడీ

సూరత్, డిసెంబరు 12: ప్రపంచంలోనే అతిపెద్ద ఆఫీసు కాంప్లెక్స్ గుజరాత్‌లోని సూరత్‌లో నిర్మించారు. సుమారు 3500 కోట్ల నిర్మాణ వ్యయంతో 67 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ కాంప్లెక్స్‌ను నిర్మించారు. ప్రధానిమోడీ ఈనెల 17వ తేదీ ఈ కాంప్లెక్స్‌ను ప్రారంభించనున్నారు. ఈ కాంప్లెక్స్‌లోనే సుమారుగా 4500 వరకూ వజ్రాల ట్రేడింగ్ కార్యాలయాలు ఉంటాయి. గత ఏడాది ఆగస్టులో ఈ భవనం డ్రీమ్‌సిటీగా నిర్మాణం ప్రారంభించారు. డైమండ్ రీసెర్చి అండ్ మెర్కంటైల్ సిటీగా గిన్నిస్ బుక్‌ప్రపంచ రికార్డుల్లోకి ఎక్కింది. 35.54 ఎకరాల్లో ఈ మెగా కాంప్లెక్స్‌ను నిర్మించారు. తొమ్మిదిటవర్లు, 15 అంత స్తుల్లో ఉన్నాయి. 300 చదరపు అడుగులనుంచి లక్ష చదరపు అడుగులవరకూ ఆఫీస్‌స్పేస్ ఉంది. తొమ్మిది టవర్లు కూడా ప్రత్యేకతలు సంతరించుకున్నాయి. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్‌నుంచి ప్లాటినమ్ ర్యాంక్ కూడా సాధించింది. ప్రారంభోత్సవ వేడుకకకు సుమారు 70 వేలమందికి ఆహ్వానాలు పంపించారు. అనేక వజ్రాల వ్యాపార సంస్థలు ఇప్పటికే తమ కార్యకలాపాలుప్రారంభించాయి. మొత్తం 65వేలకుపైగా వజ్రాల నిపుణులకు ఈ కాంప్లెక్స్ కేంద్రంగా ఉంటోంది. సేఫ్ డిపాజిట్ వాల్ట్స్, సమావేశపు హాళ్లు, మల్టీపర్పస్ హాల్స్, రెస్టారెంట్లు, బ్యాంకులు, కస్టమ్స్ క్లియరెన్స్ హౌస్, కన్వెన్షన్ సెంటర్, ఎగ్జిబిషన్ సెంటర్లు, శిక్షణా కేంద్రాలు, వినోదకేంద్రాలు, క్లబ్ సెక్యూరిటీ విభాగాలు ఉన్నట్లు నిర్వాహకులు చెప్పారు.

బిఎస్‌పి ఎంపి డ్యానిష్ ఆలీ సస్పెన్షన్

న్యూఢిల్లీ, డిసెంబరు 9: టిఎంసి ఎంపి మహువా మైత్రేయిపై లోక్‌సభ బహిష్కరణ వేటు వేయడంపై బిఎస్‌పి సభ్యుడు డ్యానిష్ ఆలీ తీవ్రంగా విమర్శించడంతో బిఎస్‌పి అధినేతి మాయావతి ఎంపిని పార్టీ నుంచి సస్పెండ్‌చేసారు. పార్టీవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని బిఎస్‌పి ఆయన్ను సస్పెండ్‌చేసింది. పార్టీ ఉత్తరప్రదేశ్ యూనిట్ ఇందుకు సంబంధించి ప్రకటన విడుదలచేస్తూ ఆమ్రోహా ఎంపి డ్యానిష్ ఆలీ పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నందున సస్పెండ్‌చేసినట్లు వివరించింది. ఇతర విపక్ష సభ్యులతో కలిసి ఆలీ లోక్‌సభ సమావేశాలనుంచి వాకౌట్‌చేసారు. టిఎంసి సభ్యురాలు మహువా మొయిత్రా అనైతికంగా వ్యవహరించారని చెపుతూ సస్పెండ్‌చేయడంపై ఆగ్రహావేశాలు వ్యక్తంచేసిన విపక్షాలతోకలిసి ఆలీ వాకౌట్‌చేసారు. బిజెపి వాటి విధానాలపై నిప్పులు చెరుగుతున్నారు. బిఎస్‌పి అధినేత్రి మాయావతి ఆలీ చర్యలను తీవ్రంగా వ్యతిరేకించింది. 2018 వరకూ ఆలీ హెచ్‌డి దేవేగౌడ్ జెడిఎస్‌లో ఉన్నారని మిశ్రా గుర్తుచేసారు. దేవెగౌడ విజ్ఞప్తి మేరకే మీకు అమ్రోహా టికెట్ లభించిందని, పార్టీ సిద్ధాంతాలు పాటిస్తారని ఆనాడే దేవగౌడ స్పష్టంచేసారని, అందుకు విరుద్ధంగా వ్యవహరించారని అంటున్నారు.

అసోం అప్పుడు మయన్మార్‌లో భాగమే

కపిల్ సిబల్ వ్యాఖ్యలు, ఘాటుగా స్పందించిన హిమంత

న్యూఢిల్లీ, డిసెంబర్ 9: ‘అసోం’పై సీనియర్ న్యాయవాది, ఎంపి కపిల్ సిబల్ చేసిన వ్యాఖ్యలు కొత్త వివాదానికి తెరలేపాయి. సుప్రీంకోర్టులో ఓ కేసు విచారణ సందర్భంగా ‘అసోం ఒకప్పుడు మయన్మార్‌లో భాగమే’ అంటూ సిబల్ వ్యాఖ్యానించారు. దీంతో ఇది కాస్తా రాజకీయ దుమారం రేపింది. ఈ వ్యాఖ్యలపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తీవ్రంగా మండిపడ్డారు. 1955 పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 6ఎ చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం ఇటీవల విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కపిల్ సిబల్ తన వాదనలు వినిపిస్తూ, ‘వలసలపై ఎలాంటి రికార్డులు ఉండవు. ఒకవేళ మీరు అసోం చరిత్రను చూసినట్లయితే, ఎవరు ఎప్పుడు వచ్చారనేది గుర్తించడం అసాధ్యమని మనకు అర్థమవుతుంది. వాస్తవానికి అసోం ఒకప్పుడు మయన్మార్‌లో భాగం. 1824లో బ్రిటిష్ వారితో చేసుకున్న ఒప్పందంలో భాగంగా అసోంను మయన్మార్ వారికి అప్పగించింది’ అని వ్యాఖ్యానించారు. కపిల్ వాదనలకు సంబంధించిన జాతీయ మీడియాల్లో కొన్ని కథనాలు రావడంతో ఇది కాస్తా వివాదాస్పదంగా మారింది. ఈనేపథ్యంలోనే అసోం సిఎం హిమంత బిశ్వ శర్మ తాజాగా స్పందిస్తూ, సిబల్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ‘అసోం చరిత్ర గురించితెలియని వారు మా రాష్ట్రం గురించి మాట్లాడొద్దు. అసోం ఎప్పుడూ మయన్మార్‌లో భాగం కాదు. కొంతకాలం పాటు దీని గురించి గొడవలు జరిగాయి. అంతే తప్ప, అసోం మయన్మార్‌లో భాగమేనంటూ చెప్పే ఏ డేటాను ఇంత వరకూ నేను చూడలేదు’ అంటూ సిఎం ఘాటుగా బదులిచ్చారు.

జబల్‌పూర్ రైల్వే స్టేషన్‌లో అంధకారం

సామాన్ల చోరీ.. పడిపోయిన ప్రయాణికులు

భోపాల్, డిసెంబరు 9: అది మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ రైల్వేస్టేషన్.. తాము ఎక్కబోయే రైలు కోసం ప్రయాణికులు ఎదురుచూస్తున్నారు. ఇంతలో హఠాత్తుగా స్టేషన్‌లో కరెంటు పోయింది. ప్రయాణికులకు మొదట ఏమీ అర్థం కాలేదు. చాలాసేపు ఇదే పరిస్థితి నెలకొనడంతో స్టేషన్‌లో గందరగోళం ఏర్పడింది. జబల్‌పూర్ ప్రధాన స్టేషన్‌లోని విద్యుత్ వ్యవస్థ మొత్తం కుప్పకూలడంతో ప్లాట్‌ఫాం నంబరు 1 నుంచి 6 వరకు స్టేషన్ ఆవరణ అంతా అంధకారమయం అయ్యింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో టికెట్ కౌంటర్ కూడా మూతపడింది. ఇది చూసిన ప్రయాణికులు నానా హంగామా చేశారు. ఈ ఘటన జరిగి రెండు రోజులైనా దీనికి బాధ్యులెవరనేది అధికారులు తేల్చలేదు. స్టేషన్ మొత్తంమీద గంటల తరబడి విద్యుత్ లేకపోవడంతో చాలామంది ప్రయాణికుల సామాను చోరీకి గురయ్యింది. చీకటిమాటున దొంగలు రెచ్చిపోయారు. చీకటిలో ఎదుట ఏమున్నదో తెలియ పలువురు ప్రయాణికులు నడిచేటప్పుడు పడిపోయారు. ఈ ఘటన తర్వాత సంబంధిత శాఖ ఇంజినీర్లు మరమ్మతు చేపట్టారు. గంట తర్వాత తిరిగి విద్యుత్ పునరుద్ధరణ జరిగింది. స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్యానెలలో లోపం కారణంగా, ప్లాట్‌ఫారంతో పాటు మొత్తం స్టేషన్ ప్రాంగణం, వివిధ రైల్వే విభాగాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. జనరేటర్‌ను ఉపయోగించేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఎట్టకేలకు ప్యానెల్‌కు మరమ్మతులు చేసిన తర్వాత విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరిగింది.

రాజీమార్గమే రాజ మార్గం..

- మెగా లోక్ అదాలత్ సీనియర్ సివిల్ జడ్జి శంకర్రావు

పెనుకొండ, డిసెంబర్ 9 ప్రభాతవార్త

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి

రాజీవ్ మార్గమే రాజవమార్గమని సీనియర్ సివిల్ జడ్జ్ శంకర్రావు పేర్కొన్నారు. శనివారం కోర్టు ప్రాంగణంలో మెగా లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. లోక్ అదాలత్ చైర్మన్ శంకర్రావు, జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసుపుల సయ్యద్ అధ్యక్షతన నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ.. లోక్ అదాలత్ కోర్టులో కేసులు పరిష్కారం చేసుకుంటే సత్వర న్యాయం జరిగి కక్షి దారులకు సమయం, డబ్బు వృథా కాదన్నారు. కేసులు పరిష్కారంతో జీవితం ఆనందమయం అవుతుందన్నారు. ఇరు పార్టీలు కలిసి కేసు పరిష్కారించుకుని ఏ ఇబ్బందులు లేకుండా సమాజంలో మంచి గౌరవ ప్రదంగా జీవించ వచ్చు అన్నారు. ఈ మెగా లోక్ అదాలత్‌లో క్రిమినల్ సివిల్, ప్రి లిటిగేషన్ కే సులు పరిష్కార మయ్యాయి. ఈ కార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షురాలు నాగరాజు, ఏజీపి భాస్కర్‌రెడ్డి, సీనియర్ న్యాయవాది శివశర్మ, మోహన్‌నాయక్, నాగిరెడ్డి, తదితర న్యాయవాదులు, కక్షదారులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల ముందు నోటిఫికేషన్లు పేరుతో జగన్‌రెడ్డి నాటకాలు

- నిరుద్యోగులకు ఎన్నికల ఎర మోసం కాదా..?

- టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత

పెనుకొండ, డిసెంబర్ 9 ప్రభాతవార్త

మాట్లాడుతున్న సవిత

ఎన్నికల ముందు నోటిఫికేషన్ల పేరుతో జగన్‌రెడ్డి నాటకాలాడుతున్నాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కిర్య నిర్వహక కార్యదర్శి సవిత అన్నారు. శనివారం పట్టణంలోని తన కార్యాలయంలో ఆమె మాట్లాడారు. ప్రతి యేటా జనవరిలో లక్ష ఉద్యోగాలిస్తానని ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన జగన్ ఎన్నికల ముందు మరో కొత్త జగన్నాటకం తెరలేపారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జగన్‌కు నిరుద్యోగులు గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు. పోటీ పరీక్షలకు చదువుకునేందుకు సమయం లేకుండా ఫిబ్రవరిలో పరీక్షలు నిర్వహించడం వెనుక జగన్ ఎన్నికల తిప్పలు మాత్రమే అన్నారు. ముఖ్య మంత్రికి నిరుద్యోగులు పట్ల ఏ మాత్రం కనికరం లేదన్నారు. ప్రతిఏటా మెగా డియస్సీ అని ఒక నోటిఫికేషన్ ఇవ్వలేదని వైసీపీ ప్రభుత్వంపై ఆమె ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు డివి.ఆంజినేయులు, గుట్టూరు మాజీ సర్పంచు సూర్యనారాయణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఆంజినేయులు, మాజీ ఎంపిపి నరసింహులు, మాజీ ఎంపిటిసి రమణమ్మ, చెన్నకేశవులు, శ్రీనాథ్, చౌదరి క్రిష్ణప్ప, తిరుపాల్‌నాయడు, కోనాపురం సుబ్బు, మాజీ వైస్ సర్పంచు సుబ్రహ్మణ్యం, బాబుల్‌రెడ్డి, పురుషోత్తం నాయుడు బాబు, మల్లికార్జున, వెంకటేష్, ముత్యాలు రాము, మంజు, ప్రశాంత్ భార్గవి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి వారి దాడిలో గాయపడిన వ్యక్తికి గోనుగుంట్ల ఆర్థిక సాయం

ధర్మవరం టౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త

బాదితునికి ఆర్థికసాయం చేస్తున్న గోనుగుంట్ల వర్గీయులు

బాకీ తీర్చమని వైసిపి నాయకులు చేసిన దాడిలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తికి మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ రూ.20వేల ఆర్థిక సాయం చేశారు. రెండు రోజుల క్రితం పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన చేనేత కార్మికుడు ఇలియాస్‌పై కొంత మంది అధికారపార్టీకి చెందిన నాయకులు దాడిచేసి గాయపరిచారు. అవమానం తట్టుకోలేక బాదితుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు, అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న గోనుగుంట్ల బాదితున్ని పరామర్శించి ఆర్థికసాయం చేయాలని తమ అనుచరులను ఆదేశించారు. దీంతో వారు బాదితుని ఇంటికి వెళ్ళి జరిగిన సంఘటనపై ఆరా తీశారు. రూ.20 వేల నగదును అందజేసి బాదితుని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. భవిష్యత్తులో కూడా ఇలియాస్ కుటుంబానికి అండగా ఉంటామని బరోసా ఇచ్చారు. అధికారమధంతో వైసిపి నాయకులు పేదలపై విరుచుకుపడి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వాపోయారు. వారి ఆగడాలకు ఇక కాలం చెల్లిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా బాదితుని కుటుంబం గోనుగుంట్ల సూర్యనారాయణకు ధన్యవాదాలు తెలిపారు. ఆపద సమయంలో పేదలనుఆదుకోవడంలో ఆయనకు ఆయనే సాటని అనుకోవడం గమనార్హం. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు డిష్ రాజు, రాప్తాటి రాము, దుస్సా క్రిష్ణ, గొట్లూరుచంద్ర, నారాయణస్వామి యాదవ్, బొడిగల గిరిధర్, నబీరసూల్, దస్తగిరి, జగదీష్, హరి, చిదంబరయ్య తదితరులు పాల్గొన్నారు.

శణేశ్వర స్వామికి కార్తిక మాస పూజలు

అగళి, డిసెంబర్ 9 ప్రభాతవార్త

శణేశ్వర స్వామిని అలంకరించిన దృశ్యం

మండల కేంద్రమైన అగళి మారుతి నగర్‌లో వెలిసిన శనిమహాత్మ స్వామికి కార్తిక మాసం సందర్భంగా కార్తిక శనివారం రోజు స్వామి మూల విరాట్‌ను వివిధ రకాల పూలతో అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. శనివారం రోజు భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు జరిపించారు. అదే విధంగా ఆంజినేయస్వామి సీతారామాంజి నేయ స్వామి, గణపతి, అయ్యప్ప, సుబ్రహ్మణ్య స్వామి, తోటద ఈశ్వర, నవగ్రహాలకు కూడా కార్తిక శనివారం రోజు మూల విరాట్‌లను వివిధ రకాల పూలతో అలంకరించడంతోపాటు భక్తులు విశేష సంఖ్యలో హాజరై పూజలు జరిపించడంతోపాటు మంగళ హారతి, తీర్థప్రసాదాలు తీసుకున్నారు.

ఘనంగా రంగనాథ ఉత్సవం

అగళి, డిసెంబర్ 9 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళిలో కార్తిక శనివారం పురస్కరించుకుని రంగనాథస్వామి ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్వామి మూల విరాట్‌ను వివిధ రకాల పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. కార్తిక మాసం సందర్భంగా స్వామికి అభిషేకం, మహామంగళ హారతి కార్యక్రమాలు నిర్వహించారు. స్వామికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు హాజరై దర్శించుకున్నారు. ముఖ్యంగా మధూడి, గొల్లహట్టికి చెందిన భక్తులు హాజరై కుల దేవత పూజలను వైభవంగా నిర్వహించారు. కార్తిక మాసంలో స్వామికి పూజలు చేయిస్తే అంతా మంచే జరుగుతుందని భక్తుల విశ్వాసం. పూజల అనంతరం హాజరైన భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

పరీక్షలంటే భయంవీడితే మంచి ఫలితాలు సాధించగలుగుతారు..!

-సాంఘిక సంక్షేమశాఖ జాయింట్ డైరెక్టర్ ఎస్.మధుసూదన్‌రావు

-10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ, శిక్షణ తరగతులు

ఉరవకొండ, డిసెంబర్ 9 ప్రభాతవార్త

ప్రేరణ, శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న సాంఘిక సంక్షేమశాఖ జాయింట్ డైరెక్టర్ మధుసూదన్‌రావు

పరీక్షలంటే భయం వీడితే మంచి ఫలితాలు సాధించగలుగుతారని సాంఘిక సంక్షేమశాఖ జాయింట్ డైరెక్టర్ ఎస్.మధుసూదన్ రావు సూచించారు. పట్టణంలోని ఏఎస్డబ్ల్యూఓ కార్యాలయం ఆవరణంలో శనివారం సాంఘిక సంక్షేమ వసతిగృహాల్లో ఉండి చదువుకొంటున్న 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ, శిక్షణ తరగతులకు ఏఎస్‌డబ్ల్యూఓ బి.రామమోహన్ అధ్యక్షతన జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జేడీ మధుసూదన్‌రావు మాట్లాడుతూ వసతిగృహాల్లో వందశాతం ఉత్తీర్ణత నమోదు కావాలన్నారు. వసతి గృహంలో ఏఒక్క విద్యార్థి ఫెయిల్ అయినా సంబంధిత వసతిగృహం సంక్షేమ అధికారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతివారం తాను స్వయంగా తయారుచేసిన ప్రశ్నాపత్రాన్ని 15 నిమిషాల ముందు ఏఎస్‌డబ్ల్యూఓ ద్వారా ఎస్‌డబ్ల్యూఓలకు పంపడం జరుగుతుందని ఎస్‌డబ్ల్యూఓలు ప్రతి సబ్జెక్ట్‌లోనూ పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి హాస్టల్‌లోనూ ట్యూటర్ల పర్యవేక్షణలో స్టడీ అవర్స్ పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా జేడీ విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేయగా విద్యార్థులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉన్నత పాఠశాలల సబ్జెక్ట్ టీచర్లు దావుద్, గంగాధర్, నాగరాజు, తులసి, హాస్టల్ వార్డెన్లు జగన్నాథ్, ఓబులయ్య, ధనుంజయ, సుగుణమ్మ, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి ప్రాకారోత్సవం

-లక్ష్మినరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు

ఉరవకొండ, డిసెంబర్ 9 ప్రభాతవార్త

శ్రీవారి ప్రాకారోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సరం కార్తీక శుద్ధ ద్వాదశి శనివారం సాయంత్రం శ్రీవారి ప్రాకారోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ పర్యవేక్షణలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చిన ప్రధానాలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు శివస్వామి, సిబ్బంది దీపక్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ వసతిగృహాల్లో మౌళిక వసతులు మెరుగుపర్చండి

-జేడీ ఎస్.మధుసూదన్‌రావుకు విన్నవించిన విద్యార్థి సంఘాలు

ఉరవకొండ, డిసెంబర్ 9 ప్రభాతవార్త

వినతిపత్రం అందిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

ఉరవకొండ డివిజన్‌లోని సాంఘిక సంక్షేమ వసతిగృహాల్లో మౌళిక వసతులు మెరుగుపర్చి వార్డెన్లు స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వివిధ విద్యార్థి సంఘాలు సాంఘిక సంక్షేమ వసతిగృహాల జాయింట్ డైరెక్టర్ ఎస్.మధుసూదన్‌రావుకు వినతిపత్రం అందించాయి. జేడీ శనివారం ఉరవకొండకు రాగా ఆయన్ను స్థానిక ఏఎస్‌డబ్ల్యూఓ కార్యాలయంలో కలిసిన ఆయా సంఘాల నాయకులు ఈ మేరకు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ పట్టణంలోని కాలేజ్ హాస్టల్, వజ్రకరూరు, కొనకొండ్ల హాస్టళ్లలో ఇష్టారాజ్యం కొనసాగుతోందని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడంలేదని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలేదని వార్డెన్ల పర్యవేక్షణ లేకపోవడంతో ఈ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. వసతిగృహాల్లో టాయిలెట్లు, లైట్లు, ఫ్యాన్లు నామమాత్రంగా ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు హరున్ రషీద్, ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ విద్యార్థి ఐక్య వేదిక రాజశేఖర్, బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ రాము, ఆర్ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు భీమేష్, బీఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు సింహాద్రి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న వస్తువులను బాధితులకు అందజేసిన డ్రైవర్లు

పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 09, ప్రభాతవార్త

పోగొట్టుకున్న వస్తువులను ప్రయాణికుడు విజయ్‌కు అందిస్తున్న దృశ్యం

చెన్నై నుండి పుట్టపర్తికి వస్తున్న ఆర్‌టిసి బస్సులో దొరికి ల్యాప్‌ట్యాప్‌తో పాటు కొంత నగదు చేతి గడియారాలు బాధితులకు అందజేశారు. శనివారంచెన్నై నుండి పుట్టపర్తికి వస్తున్న బస్సులోప్రయాణించిన విజయ్ అనే ప్రయాణికుడు బస్సులో ల్యాప్‌ట్యాఫ్, 200 నగదు, రెండు చేతిగడియారాలు బస్సులో మరచిపోయాడు. పుట్టపర్తి డిపోకు వచ్చినబస్సులో డ్రైవర్లుజి.ఆర్.బాబు, ఈవిఎస్‌రెడ్డి డిపోలోడిసికి అందజేశారు. ప్రయాణికుడు విజయ్‌కి సమాచారంఅందించి పోగొట్టుకున్న వస్తువులను అందజేశారు. ప్రయాణికుడు విజయ్ ఆర్‌టిసి డ్రైవర్ల నిజాయితీని మెచ్చకొని హర్షవ్యక్తంచేశారు. ఆ ఇద్దరు డ్రైవర్లను ఆయన అభినందించారు.

జిల్లాలో అక్రమ మద్యం, ఇసుక రవాణపై సెబ్ దాడులు

పుట్టపర్తి, డిసెంబర్ 09, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లాలో అక్రమ మద్యంపై సెబ్ అధికారుల దాడులు కొనసాగుతున్నాయి. శనివారం తూముకుంట చెక్‌పోస్టులో వాహనాల తనిఖీలో భాగంగా రెండు ఎన్‌డిపిఎస్ కేసలు నమోదుచేసి ముద్దాయి నుండి 80 కర్ణాటక మద్యం పాకెట్లు, హిందూపురం సెబ్ స్టేషన్ పరిధిలో 1 ఎన్‌డిపిఎల్ కేసు నమోదు చేసి 50 కర్ణాటక అక్రమ మద్యం పాకెట్లు స్వాధీనంచేసుకొని కేసులు నమోదు చేశారు. పెన్నానది బ్రిడ్జిపై రెండు ఇసుక ట్రాక్టర్లను, 9 టన్నుల ఇసుకను సీజ్ చేసి హిందూపురం పోలీసులకు అప్పగించారు. పెనుకొండ సెబ్ స్టేషన్ పరిధిలో 1 ఎన్‌డిపిఎల్ కేసు నమోదు చేసి 35 కర్ణాటక మద్యం పాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. ధర్మవరం సెబ్ స్టేషన్ పరిధిలో అడవి బ్రాహ్మణపల్లి తాండా నందు 60 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంరం చేశారు. తుంపర్తి రోడ్డులో 1 అక్రమ ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకొని 4 టన్నుల ఇసుకతో పాటు సీజ్‌చేసి పోలీసులకు అప్పగించినట్లు జిల్లా పోలీస్ కార్యాలయ వర్గాలు తెలియజేశాయి.

పంచాయతీ స్థలాలు విక్రయిస్తున్న, ఆక్రమించుకున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి

-విక్రయించిన రోడ్డు, ఆక్రమణలోవున్న స్థలం పరిశీలించిన సీపీఎం నాయకులు

ఉరవకొండ, డిసెంబర్ 9 ప్రభాతవార్త

ఒక ప్రజాప్రతినిధి అమ్మినట్లు చెబుతున్న పంచాయతీ రోడ్డును పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

వార్త ప్రభావం

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీకు చెందిన లక్షలు, కోట్ల రూపాయలు విలువైన స్థలాలను సొంత ఆస్తుల మాదిరిగా విక్రయిస్తున్న వారిపైన, పబ్లిక్ పర్పస్ స్థలాలను ఆక్రమించుకున్న వారిపైన అధికారులు క్రిమినల్ కేసులు పెట్టాలని సీపీఎం మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యుడు ఎ.రంగారెడ్డి, డివిజినల్ నాయకుడు బి.జ్ఞానమూర్తి డిమాండ్ చేశారు. పట్టణంలోని షిరిడిసాయి నగర్‌లోని సర్వే నంబర్ 566లోని ఎల్‌పీ నంబర్ 13/94 పరిధిలోగల పంచాయతీ పబ్లిక్ పర్పస్ స్థలానికి పక్కనగల పంచాయతీ రోడ్డును ఒక ప్రజాప్రతినిధి ప్రైవేటు వ్యక్తులకు విక్రయించి సొమ్ము చేసుకున్న విషయాన్ని శనివారం 'వార్త'లో "సాయినగర్‌లో 33 అడుగుల రోడ్డు స్థలం విక్రయం..!" అన్న శీర్షికన ప్రత్యేక కథనం వెలువడటంతో వారు స్పందించారు. సదరు స్థలంతోపాటు సమీపంలోని దాదాపు 10 సంవత్సరాలుగా ఆక్రమణలోవున్న దాదాపు 2 కోట్ల రూపాయలు విలువచేసే 19 సెంట్ల పంచాయతీ పబ్లిక్ పర్పస్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పంచాయతీ స్థలాలను, ఆస్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత కల్గిన అధికార పార్టీకు చెందిన పంచాయతీ పాలకవర్గ సభ్యులే కంచె చేను మేసినట్లు రోడ్లు, స్థలాలను ఒక్కొక్కటిగా విక్రయించుకొని సొమ్ము చేసుకొంటున్నా పట్టించుకునేవారే కరువయ్యారన్నారు. పట్టణంలో మేజర్ గ్రామ పంచాయతీకు చెందిన ఆస్తులు కళ్లముందరే అన్యాక్రాంతం అవుతున్నా అధికారులు అధికార పార్టీ నాయకుల ఒత్తిడులకు తలొగ్గి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వాపోయారు. మేజర్ పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి రోడ్డు స్థలం విక్రయించిన వారిపైన, అదే కాలనీలో ప్రైవేటు వ్యక్తుల ఆక్రమణలోవున్న 19 సెంట్ల స్థలంను స్వాధీనం చేసుకోవడానికి చర్యలు తీసుకోని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

దాదాపు 10 సంవత్సరాలుగా ఆక్రమించుకొని ఏర్పాటు చేసుకున్న షెడ్‌ను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

ఈ నెల 14,15 తేదీల్లో ఆశవర్కర్ల వంటావార్పు నిరసన

పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 09, ప్రభాతవార్త

వినతిపత్రం అందిస్తున్న ఆశావర్కర్లు, సిఐటియు నాయకులు

ఎపి ఆశావర్కర్ల యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో ఆశాల న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 14,15 తేదీలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు36 గంటల పాటు వంటావార్పుతో నిరసన తెలుపుతున్నట్లు సిఐటియు జిల్లా గౌరవాధ్యక్షులు సాంబశివ, ఆశ యూనియన్ కార్యదర్శి సౌభాగ్యలు పేర్కొన్నారు. ఈమేరకు శనివారంజిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో డాక్టర్ కృష్ణయ్యకు ధర్నాపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆశావర్కర్ల కనీస వేతనం చెల్లించాలని, పనిభారాన్ని తగ్గించాలని, 10 లక్షల గ్రూపు బీమా సౌకర్యం కల్పించాలని, పదవీ విరమణ సమయంలో 5 లక్షలు ఇవ్వాలని62 సంవత్సరాల రిటైర్మెంట్ జీవోను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఇళ్ళు లేని పేదలకు ఇంటి స్థలాలు, అలాగే ఇల్లు నిర్మించాలని, కోవిడ్ సమయంలో మరణించిన ఆశ వర్కర్ల కుటుంబంలో అర్హులైన వారికి ఆశాలుగా ఉద్యోగం కల్పించాలని, అధికారుల ఒత్తిళ్ళు తమపై మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షురాలుమంజుల, సహాయ కార్యదర్శి కళావతి, చెన్నకృష్ణమ్మ, గాయత్రి, సిఐటియు కార్యాలయ సెక్రెటరీ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరంకు విశేష స్పందన

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 09, ప్రభాతవార్త ప్రతినిధి:

ఉచిత వైద్యశిబిరంలో రోగులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

బుక్కపట్నం మండల పరిధిలోని గూనిపల్లిలో శనివారం రెడ్‌క్రాస్ సొసైటీ శ్రీసత్యసాయి జిల్లా శాఖ, బెంగుళూరులోని కావేరి ఆసుపత్రి, పుట్టపర్తి పీస్ వెల్ఫేర్ సొసైటీ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది. తాళ్ళపల్లి బయారెడ్డి సహకారంతో నిర్వహించిన ఈ ఉచిత వైద్యశిబిరం నందు గుండెజబ్బులు, శరీర ఎముకల జబ్బులు, సాధారణ జబ్బులకు సంబంధించి 173 మంది గ్రామ ప్రజలకు పరీక్షలు నిర్వహించడం జరుగింది. శిబిరానికి హాజరైన ప్రతి వ్యక్తికి మధుమేహం, రక్తపరీక్ష, 26 మందికి ఇసిజి, 2డి ఎకో, పరీక్షలు నిర్వహించారు. క్యాంప్‌కు వచ్చిన వారిలో అవసరమైన వారికి ఉచిత మందులు అందజేయడంజరిగింది. పీస్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా 30 మందికి కంటి పరీక్షలు చేశారు. అత్యవసరచికిత్సలకు అవసరమైన వారికి ఆర్థో, గుండె సంబంధిత సమస్యలున్న 5 మంది వ్యక్తులకు ఆరోగ్యశ్రీ పథకం క్రింద ఉచితంగా చికిత్సలు అందించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రంమలో ఐఆర్‌సిఎస్ శ్రీసత్యసాయి జిల్లా కార్యదర్శి జి.బి.విశ్వనాథ్, రెడ్‌క్రాస్ మేనేజింగ కమీటీ మెంబర్స్ టి.భయారెడ్డి, డా.కె.రాజా, డా.ప్రశాంత్‌కుమార్, డా.సౌజన్య, రెడ్‌క్రాస్ కో ఆర్డినేటర్ బి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం

విడపనకల్లు, డిసెంబర్ 9 ప్రభాతవార్త

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని పి.కొట్టాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గర్భవతులకు డాక్టర్ శ్రీకాంత్‌బాబు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఐరన్, పోలిక్‌యాసిడ్ మాత్రలను అందచేశారు. అనంతరం గర్భవతులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, తదితర వాటిపై పలు సూచనలు, సలహాలు తెలియచేశారు. గర్భం నిర్ధారణ అయిన వెంటనే సమీప ఆరోగ్య అంగన్‌వాడి కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం వైద్యపరీక్షలకు హాజరైన గర్భవతులకు బావికాటి రంగప్ప, లక్ష్మమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు భోజన వసతిని కల్పించారు. ఈ కార్ యక్రమంలో జయకుమార్, ఎంపిహెచ్ఒ తిరుపాల్‌నాయక్, డిఎల్‌పి పద్మకుమారి, సూపర్‌వైజర్ కుతుబ్దీన్, ఆరోగ్య కార్యకర్తలు శ్రీనివాసులు, శివరామకృష్ణ, అనసూయమ్మ, లీలావతి, పార్వతి, రాజేశ్వరి, టి.రాజేశ్వరి, ఎంఎల్‌హెచ్‌పిలు ప్రమీల, రోషిని, ఫర్జాజాన్, సరస్వతి, ప్రియాంక, దుర్గ ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ గీత, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 09, ప్రభాతవార్త

బాధితులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో పెద్దకమ్మ వారిపల్లెలో శనివారం అమ్మినేటి శారదమ్మ మృతి చెందడంతో మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆ గ్రామానికి వెళ్ళి ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పుట్టపర్తి పట్టణంలోని కమ్మవారిపేటలో నివశించే మైనారిటీ సెల్‌నాయకుడు చిన్నకుళ్ళాయప్ప, తల్లిఫాతిమా మరణవార్త తెలుసుకొని వారి ఇంటికి వెళ్ళి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయం అందించి అండగాఉంటామని హామీఇచ్చారు.

రాజీ మార్గం ద్వారా త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవచ్చును - జడ్జి ఆర్.అశోక్‌కుమార్

మడకశిర డిసెంబర్ 09 ప్రభాతవార్త;

కక్షిదారులతో మాట్లాడుతున్న జడ్జి ఆర్.అశోక్‌కుమార్

స్థానిక కోర్టు ఆవరణంలో శనివారం జరిగిన జాతీయ లోక్‌అదాలత్‌లో భాగంగా జడ్జి ఆర్.అశోక్ కుమార్ లోక్ అదాలత్‌లో ఈశనివారం ఎన్ఎల్ఏ 119 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. అందులో 17 బ్యాంక్ కేసులనుండి రూపాయలు 11,97,000లు, క్రిమినల్ కేసులు 38 నుండి రూపాయలు 36,600లు, ఎస్‌టిసి కేసులు 41 నుండి రూపాయలు 13,700లు, ఎక్సైజ్ కేసులు 21 నుండి రూపాయలు 1,13,215లు జరిమానా విధించినట్లు తెలిపారు. సివిల్ 2 కేసులను పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. మొత్తం రూపాయలు 13,60,515 లు లబ్ది చేకూరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, లాయర్లు, కోర్టు సిబ్బంది హాజరయ్యారు.

బలిజలు ఐకమత్యంతో ముందుకు వెళ్లాలి

గుంతకల్లు టౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త

ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న పూల రమణ

రాజకీయాలకు అతీతంగా బలిజలు ఐకమత్యంతో ముందుకు వెళ్లాలని ఆ సంఘం డవలప్‌మెంట్ వెలే ఫర్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు పూల రమణ, గోవిందరాజులు అన్నారు. శనివారం స్థానిక శ్రీకృష్ణదేవరాయల బలిజ కళ్యాణమండపంలో బలిజ కులస్తుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయంగా సామాజికంగా బలిజలు ఎంతో ఎదగాల్సి వుందన్నారు. ఆయా రంగాల్లో ఎదిగిన వారు సేవాభావంతో ఆర్థికంగా వెనుకబడిన బలిజ కులస్తులకు సాయం చేయాలన్నారు. ఎంతో వ్యయ

10-12Pg7exHMNWJQE:Layout 1 10/12/23 11:53 PM Page 1

చట్టబద్ధ పాలనతోనే పౌరహక్కులకు రక్షణ

రాష్ట్రంలో అక్రమ కేసులు, గృహనిర్బంధాలపై సి.ఎఫ్.డి. అసహనం, వాస్తవాల నిజనిర్ధారణకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు

13న విజయవాడలో త్రిసభ్య కమిటీ రౌండ్ టెబుల్ సమావేశం, మీడియా సమావేశంలో సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ప్రతినిధులు

శనివారం తిరుపతిలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్నసిటిజన్ ఫర్ డెమోక్రసీ సంస్థ ప్రతినిధులు

తిరుపతిరూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త: ప్రజాస్వామ్యం పరిరక్షణ, పౌర హక్కుల సంరక్షణ రాజ్యాంగ, చట్టబద్ధ పాలన ద్వారా సుసాధ్యమని సిటిజన్ ఫర్ డెమోక్రసీ సంస్థ ప్రధాన కార్యదర్శి, మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ డాక్టర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ తెలియజేసారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్ధ పాలన, నిష్పాక్షిక స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికలు జరగడానికి వీలుగా తమవంతు కృషి చేస్తున్నామని, అందులో భాగంగానే అక్రమ కేసులపై దృష్టి సారించడం జరిగిందన్నారు. పౌర హక్కులకు భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రభుత్వంతో పాటు పౌరులు కూడా కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల నాయకులపై కార్యకర్తలపై ఇటీవల పెడుతున్న పోలీసు కేసులలోని వాస్తవాల నిజనిర్ధారణ కోసం ఒక త్రిసభ్య కమిటిని ఏర్పాటు చేస్తూ సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ' సంస్థ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇటీవల ప్రతిపక్ష రాజకీయ పక్షాల ప్రజాసంఘాల కార్యకర్తలపై పోలీసులు ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమ కేసులు పెడుతున్న సంఘటనలపై సి.ఎఫ్.డి. అందోళన వ్యక్తం చేసింది. రాజకీయ భిన్నాభిప్రాయాలను, రాజకీయ విమర్శలను సహించలేని ఒక అసహన వాతావరణం రాష్ట్రంలో పెరిగిపోవడంపై సి.ఎఫ్.డి. తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ కార్యదర్శి, మాజీ చీఫ్ సెక్రటరీ ఎల్.వి. సుబ్రమణ్యం మాట్లాడుతూ రాష్ట్రంలో పలు పట్టణాలలో పోలీసు యాక్ట్ సెక్షన్ 30 నిబంధనలను నిరవధికంగా పొడిగించడం, రాజకీయ పార్టీల ప్రజా సమీకరణలను అడ్డుకోవడం, ఆందోళనల నేపథ్యంలో వివిధ పార్టీల, ప్రజాసంఘాల నేతలను ముందస్తు గృహ నిర్బంధాలు చేయడం, అక్రమంగా నిర్బంధించడం ఒక సర్వసాధారణ వ్యవహారంగా మారడంపై సి.ఎఫ్.డి అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిపారు. పోలీసు వ్యవస్థను అధికార పార్టీ దుర్వినియోగం చేస్తోందని, అందులో భాగంగానే వందలాది మంది ప్రతిపక్షాల కార్యకర్తలపై ఆధారాలు లేకుండా క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. సి.ఎఫ్.డి. ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో డి.జి.పిగా పని చేసిన సీనియర్ ఐ.పి.ఎస్ అధికారి ఎం.వి. భాస్కర్‌రావు, ఆంధ్రప్రదేశ్ పూర్వ అడిషనల్ అడ్వకేట్ జనరల్ అనగాని సత్యప్రసాద్, హిందూ దినపత్రిక విజయవాడ ఎడిషన్ పూర్వ రెసిడెంట్ ఎడిటర్ వెంకటేశ్వర్లు సభ్యులుగా ఉంటారని తెలిపారు.

త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 13న విజయవాడలో రౌండ్ టెబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత పక్షాలు, బాధితులు పాల్గొని తమ అభిప్రాయాలను త్రిసభ్య కమిటీకి తెలియజేయవచ్చునని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో రాజకీయ పార్టీలు తమ కార్యకలాపాలను, ప్రచారాలను స్వేచ్ఛగా నిర్వహించుకునే విధంగా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని సూచించారు. తిరుపతి బైరాగిపట్టేడలోని గంధమనేని శివయ్య భవన్‌లో ఆదివారం సాయంత్రం 4గంటలకు సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ సమావేశం ఉంటుందని, పౌరులు పాల్గొని, వాళ్ళ అభిప్రాయాలను తెలియజేయవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఐ.పి.ఎస్ అధికారి యం. వి.కృష్ణారావు, రిటైర్డ్ ఐ.ఆర్.ఎస్ రఘు తదితరులు పాల్గొన్నారు.

కార్మికశాఖ అధికారుల సమావేశంలో ప్రసంగిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

నిర్మాణకార్మికుల సంక్షేమ బోర్డు సెస్ వసూలు చేయాలి: కలెక్టర్ డిల్లీరావు

విజయవాడ(గన్నవరం), డిసెంబర్ 9, ప్రభాతవార్త : భవననిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు సకాలంలో సెస్ చేరేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఎన్‌టిఆర్‌జిల్లా కలెక్టర్ డిల్లీరావు అధికారులను ఆదేశించారు. ఈమేరకు విజయవాడలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవననిర్మాణాలు చేపట్టే యజమానుల నుండి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సెస్‌ను వసూలు చేయాలని ఆ మొత్తం ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని ప్రభుత్వ రంగసంస్థలు, కాంట్రాక్టర్‌ల ద్వారా నిర్మాణ పనుల కోసం కాంట్రాక్టర్‌లు, ఎగ్జిక్యూటివ్ ఏజన్సీలకు చెల్లించాల్సిన బిల్లులనుండి, ఒకశాతం సెస్‌ను మినహాయించి బోర్డుకు జమచేయాలని అధికారులను అదేశించారు. భవననిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం బోర్డు కృషిచేస్తుందని ఆయన తెలిపారు. సెస్ వసూలు వివరాలను అడిగి తెలుసుకున్న ఆయన పెండింగ్ సెస్‌ను త్వరితగతిన వసూలు చేసి బోర్డుకు జమచేయాలని సూచించారు. ప్రగతి నివేదికలను ఎప్పటికప్పుడు ఉపకార్మిక కమిషనర్‌కు పంపిచాలని ఆదేశించారు. ఈసమావేశంలో ఉపకార్మిక కమిషనర్‌సిహెచ్.ఆశారాణి, అసిస్టెంట్ కమిషనర్ పి.విష్ణు.అధికారులు పాల్గొన్నారు.

సోనియాగాంధీ పుట్టినరోజు తెలంగాణకు పండుగ రోజు

- ఆమె రూపంలో తెలంగాణ తల్లి భరోసా
- ఇందిరమ్మ రాజ్యస్థాపన కోసం నా బాధ్యత నిర్వర్తిస్తా
- జన్మదిన వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

శనివారం సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా గాంధీభవన్‌లో మాజీ ఎంపి విహెచ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి, మాణిక్‌రావుఠాక్రే తదితరులు

హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త: సోనియాగాంధీ పుట్టిన రోజు తెలంగాణ ప్రజలకు పండగరోజు, 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ఆమె చొరవతో ప్రారంభమైంది అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం గాంధీభవన్‌లో సోనియాగాంధీ 78 పుట్టినరోజు సందర్భంగా మాజీ ఎంపి వి. హనుమంతరావు 78 కిలోల కేక్‌ను సిద్ధం చేయగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎఐసిసి ఇంచార్జీ మాణిక్ రావు ఠాక్రే మంత్రులు కేక్ కట్‌చేసి సంబరాలు జరిపినారు.

ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి ఎలా వుంటుందో మనం చూడలేదని కానీ సోనియాగాంధీ మాత్రం ఆ తల్లి రూపంలో మనకు భరోసాను ఇచ్చిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుచేయాలనే ఉక్కు సంకల్పంతో సోనియాగాంధీ ఉండటం వల్లే 60 ఏళ్ళ స్వప్నం సాకారమైందని ఆయన చెప్పారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చుతూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వేగిరపరుస్తూ ఇందిరమ్మ రాజ్యం స్థాపించి ప్రజలు నాకిచ్చిన బాధ్యతను సంపూర్ణంగా నెర వేర్చుతానని ఆయన హామి ఇచ్చారు.

తెలంగాణ ప్రజలు కృతజ్ఞతపూర్వకంగా వుంటారని మొన్నటి ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయని ఆయన భాష్యం చెప్పారు. ప్రజలకు సేవకుడిగా పనిచేస్తానని ఆయన తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే పరిపాలన కొనసాగుతుంది. కార్యకర్తల కష్టం, త్యాగంతోనే అధికారంలోకి వచ్చామని అన్నారు. కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని వారికి కాంగ్రెస్ అండగా ఉంటుందని రేవంత్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క, మంత్రులు కొమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండ సురేఖ, తుమ్మల నాగేశ్వ ర్ రావు, కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్, కోదండరెడ్డి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం హోదాలో

తొలిసారి గాంధీభవన్ వచ్చిన రేవంత్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తొలిసారి గాంధీభవన్‌కు సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చారు. ఉదయం తొమ్మిదిన్నరకు ఆయన గాంధీభవన్‌కు చేరుకోగా సేవాదళ్ కార్యకర్తలు ఆయనకు గౌరవ వందనం ఇచ్చారు.

గాంధీభవన్‌లో సోనియా జన్మదిన వేడుకలు

సోనియాగాంధీ జన్మదిన వేడుకలు గాంధీభవన్‌లో జరిగాయి. మధ్యాహ్నం 12గంటలకు టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నాగర్‌కర్నూల్ మాజీ లోక్‌సభ సభ్యులు మల్లు రవి కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్‌చేసి వేడుకలు జరుపుకున్నారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేడుక

గాంధీభవన్‌లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డి ఆధ్వర్యంలలో జరిపారు. తెలంగాణలలో సూర్యచంద్రులు వున్నంతకాలం సోనియాగాంధీ ప్రజల గుండెల్లో వుంటారని శివసేనరెడ్డి అన్నారు. స్వరాష్ట్ర ఏర్పాటుకు పునాది పడ్డరోజు ఇది అని ఆయన అన్నారు. యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఆసుపత్రులలో పండ్లు పాలు పంపిణీచేశారు.

భూమి పట్టా అందచేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

అర్హులైన ప్రతి పేదవానికి భూ పంపిణీ

ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

నార్పల రూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త: అర్హులైన ప్రతి పేదవాడికి భూమిని పంపిణీ చేయాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నియోజకవర్గం స్థాయి భూ పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 424 ఎకరాలకు సంబంధించి పట్టాలను 302 మందికి అందచేశారు. 2003 ముందు ఇచ్చి అసైన్మెంట్ అయిన 1413 ఎకరాలకు సంబంధించిన 708 మందికి నిషేదిత భూముల జాబితా నుండి తొలగించి అమ్ముకునే హక్కు పత్రాలను అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అనుభవజ్ఞుడినని చెప్పుకునే చంద్రబాబునాయుడు పేదవారికి భూహక్కు కల్పించాలనే ఆలోచన ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దమనసుతో ఆలోచన చేసి అర్హులైన ప్రతి పేదవాడికి భూ హక్కు కల్పిస్తున్నారన్నారు. భూముల వివాదాల్లో నలిగిపోతున్న వారికి జగనన్న భూ సర్వే, భూ రక్ష కింద వివాదాలకు తావు లేకుండా భూ సర్వే చేపించారన్నారు. గతంలో భూ పంపిణీ ద్వారా ఇచ్చిన భూములను అమ్ముకునే పరిస్థితిలో లేని పేదవాడికి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న భూమిని అమ్ముకునే హక్కు కల్పించిన ఘనత జగనన్నకు దక్కుతుందన్నారు. గత పాలకుల నిర్వాకంతో పేదలు అన్ని రంగాల్లో వెనుకబడి తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. జగనన్న నాలుగున్నర ఏళ్ల పాలనలో పార్టీలు, కులాలు, మతాలు చూడకుండా పేదలే అర్హతగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. సంక్షేమం, అభివృద్ధి తాము ఇది చేశామని ధైర్యంగా చెబుతున్నామని గత పాలకులు ఏమి చేశారో చెప్పే ధైర్యం వుందా అని ప్రశ్నించారు. రానున్న కాలంలో సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే మరలా మన ప్రభుత్వానికి మద్దతు పలకాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, ఎంఎస్ఎం ఈ రాష్ట్ర డైరెక్టర్ నిట్టూరు రఘునాథరెడ్డి, జెడ్‌పిటిసి చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, మిద్దె కుళ్లాయప్ప, మండల అధికారులు, సచివాలయం సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వైద్యుని నిర్లక్ష్యంతో వేములవాడ ఆస్పత్రిలో పసికందు మృతి

వేములవాడ, ప్రభాతవార్త: వేములవాడ ఏరియా ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా గర్భంలోనే మరణించిన ఘటన వేములవాడలో చోటు చేసుకుంది. వైద్యుల కారణంగానే శిశువు మరణించాడని బంధువులు ఆసుపత్రి ముందు నిరసన వ్యక్తం చేశారు. బోయినపల్లి మండలం జగ్గారావుపల్లి గ్రామానికి చెందిన అమూల్య కాన్పు కోసం వేములవాడ ఏరియా ఆసుపత్రికి మూడు రోజుల క్రితం వచ్చింది. ఆపరేషన్ చేసి డెలివరీ చేయాలని బంధువులు వైద్యులను కోరగా డాక్టర్ బందుబాటులో లేదని సిబ్బంది చెప్పినట్లు బంధువులు ఆరోపించారు. అప్పటికే తీవ్ర కడుపునొప్పితో బాధ పడుతున్న అమూల్యను వైద్యులు గమనించి ఆపరేషన్‌చేసి శిశువును బయటకు తీయడంతో కడుపులోనే శిశువు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో కోపోద్రిక్తులైన బంధువులు వైద్యుల నిర్లక్ష్యం కారణగానే శిశువు మృతి చెందిందని ఆస్పత్రిముందు నిరసనవ్యక్తం చేశారు.బాధ్యులైన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎమ్మెల్యే కడియం వ్యాఖ్యలను ఖండిస్తున్నాం: రఘునందన్‌రావు

హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త: బిఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యాఖ్యలను బిజెపి ఖండిస్తుందని ఆ పార్టీ సీనియర్ నేత రఘునందన్‌రావు అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడారు. కడియం శ్రీహరి సీనియర్ శాసనసభ్యుడిగా ఈ వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఈ వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతం అన్నారు.

ఎంఐఎంతో బిఆర్ఎస్ అంటకాగితే మాకు సంబంధం లేదన్నారు. ప్రజస్వామ్య యుతంగా బిజెపి ప్రతిపక్ష పాత్రను పోషిస్తుంద న్నారు. సోషల్ మీడియాలో సొంత పార్టీ కార్యకర్తలు వ్యక్తిగతంగా వ్యాఖ్యలు చేయకూడ దన్నారు. పార్టీకి వ్యతిరేకంగా పెడుతున్న పోస్టులను పార్టీ గమనిస్తుందన్నారు. తాను చేసిన పోస్టు కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు పెట్టానని, దానిలో తప్పు అర్థం తీసుకోవాల్సి పనిచేయలేదన్నారు.

దుర్గమ్మ ఆలయంలో ఇఓ పరిశీలన

ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 9, ప్రభాతవార్త: బెజవాడ దుర్గమ్మ ను దర్శించుకోటానికి వస్తున్న భక్తులకు అందుతున్న సౌకర్యాలపై ఇఓ కెఎస్ రామారావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ ప్రాంగణమంతా పర్యటించి ప్రసాదాలు, క్యూలైన్లు, పారిశుద్ధ్యం తదితర అంశాలను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు.

ప్రసాదాల నాణ్యత, ఆలయ నిర్వహణను పరిశీలిస్తున్న ఇఓ కెఎస్ రామారావు

కార్తీకంలో సహస్ర లింగార్చనతో లోకక్షేమం : దుర్గమ్మ ఆలయంలో పవిత్ర కార్తీకమాసంలో అర్చకస్వాములు లోకంసంక్షేమంగా వుండాలని ప్రార్థిస్తూ వేదోక్ ంగా సహస్ర లింగార్చనను శనివారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో ప్రారంభించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లర సాలతో సహస్రలింగాలను అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప,దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీస్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు.

దుర్గమ్మ సేవలో సిఎం కార్యదర్శి

దుర్గమ్మను శుక్రవారం ఏపి సిఎం కార్యదర్శి రేవు ముత్యాలరాజు దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శనఏర్పాట్లు చేసిన ఇఓ కెఎస్ రామారావు అనంతరం దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేష వస్త్రం అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

బిసిలకు మంత్రివర్గంలో తగిన ప్రాతినిధ్యం కల్పించాలి

తొలగించిన 26 కులాలను మళ్లీ బిసి జాబితాలో చేర్చాలి

ఎంపి ఆర్.కృష్ణయ్య పిలుపు

హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 9, ప్రభాతవార్త: గత ప్రభుత్వం బిసి జాబితా నుంచి తొలగించిన 26 కులాలను నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తిరిగి బిసి జాబితాలో చేర్చాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కోరారు. రేవంత్‌రెడ్డికి ఆర్.కృష్ణయ్యతోపాటు 13 బిసి సంఘాలు సంపూర్ణంగా మద్దతు ప్రకటిం చాయి. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ రాష్ట్రం తొలగించిన 26 బిసి కులాల పోరాట సమితి అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వం వల్ల 26 బిసి కులాలకు తీరని అన్యాయం జరిగిందని, న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొం దని, ఆ ప్రకారంగా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. రేవంత్‌రెడ్డి సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత ఆయన హుందాతనం, ప్రవర్తి స్తున్న తీరు, ప్రజా సమస్యల పరిష్కరానికి ఏర్పాటు చేసిన ప్రజా దర్బారు వంటి పనులు ప్రజా ప్రభుత్వ గోప్పతనానికి నిదర్శనమన్నారు. గత ప్రభుత్వం నిరంకుశంగా, ప్రజావ్యతిరేకంగా ప్రవర్తించడంతో పాటు, బిసిలను పూర్తిగా అణగదొక్కిందని, బిసి సంఘాలు, నిరుద్యోగులు అనేక పోరా టాలు చేసి కెసిఆర్ ప్రభుత్వాన్ని ఓడించి తగిన బుద్ధి చెప్పారని ఆయన గుర్తు చేశారు.

రేవంత్‌రెడ్డి తన మంత్రి వర్గంలో బిసిలకు తగిన న్యాయం చేయాలని, జనాభా ప్రాతిపదికన మంత్రి పదవులు కేటాయించాలని, పంచాయితీరాజ్ రిజర్వేషన్‌లు 20 శాతం నుంచి 40 శాతంకు పెంచాలని, జనాభా గణనలో కులగణన చేపట్టాలని కోరారు.

చట్ట సభలలో బిసిలకు 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 13, 14 తేదీలలో 'చలో ఢిల్లీ' ఆందోళన చేపడుతున్నామని చెప్పారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య. చిత్రంలో రామకృష్ణ, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్ తదితరులు

ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ కెసిఆర్ తొలగించిన 26 కులాల ప్రజలు విద్యా, ఉద్యోగ, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అందక దశాబ్దం పాటు తీవ్ర ఇబ్బందులకు గురైనారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బిసి నాయకులు గుజ్జ కృష్ణ, నీల వెంకటేశ్, కోట్ల శ్రీనివాస్, వేముల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కెటిపిఎస్ టర్బైన్ జనరేటర్‌లో అగ్నిప్రమాదం

- మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది
- తప్పిన పెనుప్రమాదం

కొత్తగూడెం, డిసెంబరు 9, ప్రభాతవార్త: పాల్వంచలోని కేటీపీఎస్ ఆరోదశ 11వ యూనిట్‌లో ఓవరాల్ పనులు పూర్తి చేసుకొని లైటప్ చేసే క్రమంలో టర్బైన్ జనరేటర్‌లో అకస్మాత్తుగా మంటలు ఎగిసిపడ్డాయి. అసలు ఏం జరిగింది... ఇది ఎలా సంభవించిందో అర్థం కాక అధికారులు ఒక్కసారిగా అవాక్కయ్యారు... వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో మంటలను అదుపు చేశారు... ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... కేటీపీఎస్ ఆరో దశ 11వ యూనిట్‌లోని 500 మెగావాట్ల ఉత్పత్తిని నవంబర్ 16వ తేదీన ఆపివేసి యూనిట్‌లో ఓవరాల్ పనులు చేపట్టారు. యూనిట్‌లోని అన్ని విభాగాల్లో పనులన్నీ పూర్తి చేసి యూనిట్ సక్రమంగా నడుస్తుందని నిర్ధారణకు వచ్చిన తర్వాత ఉత్పత్తికి శ్రీకారం చుట్టారు. ప్రధానంగా బాయిలర్, టర్బైన్, జనరేటర్, ఈఎస్‌టీ విభాగాల్లో గతంలో తలెత్తిన సాంకేతిక సమస్యలను పరిగణలోకి తీసుకొని 22 రోజుల పాటు ఈ పనులన్నింటిని పూర్తి చేశారు. ఓవరాల్ పనుల సమయంలో జనరేటర్ చుట్టుపక్కల యూనిట్‌కు సంబంధించిన ఆయిల్ పడిపోయింది. దీంతో వేస్టు మెటీరియల్‌కు ప్రమాదశాత్తు నిప్పంటుకొని మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన అధికారులు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించి వాటిని ఆర్పివేశారు. యూనిట్‌లో పొరపాటున మంటలు అంటుకున్నాయని, ఎలాంటి ప్రమాదం లేదని, యూనిట్‌ను తిరిగి రన్నింగ్‌లోకి తెచ్చామని సీఈ మీడియాకు చెప్పారు.

రూ.670 కోట్లను సేకరించిన ఇండియా గ్రిడ్

హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త: విద్యుత్ నిర్వహణా సంస్థ ఇండియా గ్రిడ్ ట్రస్ట్ సంస్థాగత ప్లేస్‌మెంట్ ద్వారా 670 కోట్ల రూపాయలు సమీకరించింది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో వీటి వివరాలను వెల్లడించింది. ఈ నెల 5వ తేదీ ప్రారంభించిన ఐపీ ద్వారా పెట్టుబడిదారుల నుండి బలమైన డిమాండ్‌ను అందుకుంది. ఇంతకు ముందుకు సెప్టెంబరు నెలలో ఇండియా గ్రిడ్ ట్రస్ట్ ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా 400 కోట్ల రూపాయలకు పైగా సేకరించింది. తాజాగా ముగిసిన ప్లేస్‌మెంట్ ద్వారా ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 1,070 కోట్ల రూపాయల మేర ఈక్విటీ ఫండ్‌లను విజయవంతంగా సేకరించినట్లయింది. ఈ నిధుల సమీకరణ చాలా వరకూ తమ రుణాలను తగ్గించడానికి ఉపయోగపడుతుందని స్పష్టం చేసింది. అలాగే తమ యూనిట్ హోల్డర్ బేస్‌ను మరింత విస్తరించడానికి సహాయపడతాయని ఇండియా గ్రిడ్ ట్రస్ట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హర్షిషా వెల్లడించారు.

దక్షిణాఫ్రికాతో తొలి టి20కి టీమిండియా రెడీ

నేడు సౌతాఫ్రికాలో తొలిమ్యాచ్

డర్బన్: దక్షిణాఫ్రికా పర్యటనకువెళ్లి టీమిండియా తొలిపోరుకు సిద్ధం అవుతోంది. మూడు టి20ల సిరీస్‌లోభాగంగా ఆదివారం జరిగే తొలిమ్యాచ్‌లో ఆతిథ్య దక్షిణాసరఫికాతో అమీతుమీ తేల్చుకోనుంది. సొంతగడ్డపై ఆసీస్‌తో జరిగిన ఐదు టి20ల సిరీస్‌ను 4-1తో గెలిచిన టీమిండియా సఫారీ గడనడపై అదేజోరును కొనసాగించాలను కుంటోంది. ఇప్పటికే సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని టీమిండియా సఫారీ గడ్డపై అడుగుపెట్టిప్రాక్టీస్ ప్రారంభించింది. పరిమిత ఓవర్ల సిరీస్‌లకు సీనియర్ ఆటగాళ్లు రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ, మహ్మద్‌షమీ, జస్‌ప్రీత్‌బుమ్రా, హార్ధిక్ పాండ్యాలు దూరంగా ఉన్నారు. వన్డేప్రపంచకప్ అనంతరం రెస్ట్ తీసుకున్న శుభ్‌మన్‌గిల్,రవీంద్ర జడేజా, మహ నమద్‌సిరాజ్, కుల్దీప్‌యాదవ్‌లు రీఎంట్రీ ఇచ్చారు. టీమిండియా తుదిజట్టు ఎంపిక హెడ్‌కోచ్ రాహుల్ ద్రావిడ్‌కు తొలనొప్పిగా మారింది. శ్రేయస్ అయ్యర్ జట్టులోకి రావడంతో తిలక్‌వర్మను బెంచ్‌కే పరిమితం చేయాల్సి ఉంటుంది. ఓపెనింగ్ స్లాట్‌తోపాటు మిడిలార్డర్‌లో చోటులేక ఇషాన్‌కిషన్‌ను కూడా ఆడించలేని పరిస్థితి ఉంది. వికెట్‌కీపర్‌గా తొలిప్రాధాన్యత ఇస్తేనే ఇషాన్‌కిషన్ తుదిజట్టులో ఉంటాడు. లేదంటే జితేశ్‌శర్మ జట్టులోకి వస్తాడు. ఓపెనర్‌గా ఆడాలననుకున్నా ఇషాన్‌కిషన్‌కు ప్లేస్ ఉంటుంది. ఆసీస్‌తో జరిగిన చివరి రెండు టి20ల్లో జితేశ్‌శర్మ సత్తా చూపించాడు. జట్టులోకి రీ ఎంట్రీ ఇస్తున్న శుభ్‌మన్‌గిల్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతున్నాడు. ఆతనికి తోడుగా యశస్విజైస్వాల్ ఆడతాడు. దాంతో రుతురాజ్ గైక్వాడ్ బెంచ్‌కే పరిమితం కావాల్సి ఉంటుంది. నాలుగుస్థానాల్లో శ్రేయస్ అయనయర్, సూర్యకుమార్‌యాదవ్ ఆడతారు. ఐదోస్థానంలో జితేశ్‌శర్మ రావచ్చు. వికెట్‌కీపర్‌గా ఇషాన్‌కే ప్రాధాన్యత ఇస్తే జితేశ్ బెంచ్‌కేపరిమితం. అప్పుడు ఇషాన్ మూడోస్థానంలో బానయటింగ్‌కువస్తాడు. ఆరోస్థానంలో రింకూసింగ్ బ్యాటింగ్‌చేస్తుంటే ఏడోస్థానంలో రవీంద్రజడేజా బమరిలోకి వస్తాడు. స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్, రవిబిష్ణోయ్‌లమధ్య పోటీ ఉంటంది.

ఈ ఇద్దరిలో ఒకరికే ఛాన్స్. బ్యాటింగ్ సతానత ఉన్న రవిబిష్ణోయ్‌కే ఛాన్స్ ఎక్కువ.పేస్‌విభాగం మహ్మద్ సిరాజ్ లీడ్‌చేస్తాడు. అర్ష్‌దీప్‌సింగ్, ముకేష్‌కుమార్‌లతో సిరాజ్ పేస్‌బాధ్యతలు తీసుకుంటాడు. తుదిజట్టుపరంగా శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, ఇషాన్‌కిషన్/జితేష్‌శర్మ, శ్రేయస్ అయనయర్, సూర్యకుమార్‌యాదవ్, రింకూసింగ్, రవీంద్రజడేజా, రవిబిష్ణోయ్/కుల్దీప్‌యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, ముఖేష్‌కుమార్, మహ్మద్ సిరాజ్‌లు ఉంటారని అంచనా.

మహిళల ప్రీమియర్ లీగ్ రెండో సీజన్ నిర్వహణకు రంగం సిద్ధం

ముంబయి: మహిళల ప్రీమియర్ లీగ్ రెండో సీజన్‌నిర్వహణకు రంగం సిద్ధం అవుతోంది. శనివారం మినీ వేలం కూడా జరిగింది. మొత్తం 165మంది అమ్మాయిలు, 104 మంది భారత క్రికెటర్లు 61 మంది విదేశీయులు వేలంలో నిలిచారు. గుజరాత్ జెయింట్స్ పదిమంది, ఆర్సీబీ ఏడుగురు, యుపి వారియర్స్ ఐదుగురు, ముంబయి ఇండియన్స్ ఐదుగురు ఢిల్లీకేపిటల్స్ ముగ్గురు ఆటగాళ్లను వేలంలో కొనుగోలుచేసాయి. ఆసీస్ ఆల్‌రౌండర్ అనాబెల్ సదర్‌ల్యాండ్‌కనీసధర రూ.30 లక్షలధరలో ఉన్న ఆమెను ఢిల్లీకేపిటల్స్ రెండుకోట్లకు కొనుగోలుచేసింది. ప్రొటీస్ పేసర్ షబ్నిమ్ కనీస ధర 40 లక్షలను ముంబయి ఇండియన్స్ 1.2 కోట్లకు కొనుగోలుచేసింది. బేస్‌ధర 30 లక్షలు ఉన్న ఆసీస్ బానయటర్ లీచ్‌ఫీల్డ్‌ను దక్కించుకోడంకోసం గుజరాత్‌జెయింట్స్ యూపి వారియర్స్ పోటీపడానడయి. చివరకు ఒక కోటికి ఆమెను గుజరాత్ కొనుగోలుచేసింది. ఆసీస్ ఆల్‌రౌండర్ జార్జియా వేర్‌హామ్‌ను కనీసధర రూ.30 లక్షలకు ఆర్సీబీ సొంతంచేసుకుంది. ఇంగ్లండ్ బ్యాటర్ డానీ వాట్‌ను 30 లక్షలకు వారియర్స్‌కొనుగోలుచేసింది. భారత స్పిన్నర్ ఏక్తాబిష్ట్‌ను 60 లక్షలకు ఇంగ్లండ్ పేసర్ కేట్‌క్రాస్‌ను బేస్‌ధర 30 లక్షలకు బెంగళూరు సొంతంచేసుకుంది. ఆసీస్ ఫాస్ట్ బైలర్ లారెన్ చీటిల్‌ను 30 లక్షలు, సానకట్లాండ్ ఆల్‌రౌండర్ కాథరిన్‌బ్రెస్‌ను పదిలక్షలకు భారత ఆల్‌రౌండర్ మన్నత్‌కశ్యప్‌ను పదిలక్షలకు గుజరాత్ జట్టు దక్కించుకుంది. ఆల్‌రౌండర్ అశ్వినికుమారిని పదిలక్షలకు ఢిల్లీకేపిటల్స్, భారత ప్లేయర్లు ఫతిమా జాఫర్, కీర్తన బాలకృష్ణలను బేస్‌ధర పదిలక్షలకు ముంబయి ఇండియన్స్, సుభా సతీష్‌ను కనీసధర పదిలక్షలకు ఆర్సీబీ కొనుగోలుచేసాయి. భారత బ్యాటర్ వేద కృష్ణమూర్తినిబేస్‌ధర 30 లక్షలకు గుజరాత్ జెయింట్స్ దక్కించుకుంది. ఎస్ మేఘన సిమ్రాన్ బహదూర్, ఆసీస్ ఆల్‌రౌండర్ సోఫీ మోలినెక్స్‌లను ఆర్సీబీ 30 లక్షలచొప్పున కొనుగోలుచేసింది. గౌహెర్ సుల్తానాను యూపి వారియర్స్ 30 లక్షలు, తరన్నుమ్ పఠాన్‌ను పదిలక్షలకు గుజరాత్‌కొనుగోలుచేసింది. ఇక అన్‌క్యాప్డ్ ప్లేయర్లలో కాష్వీగౌతమ్ రికార్డుధర పలికింది. ఈ ఆల్‌రౌండర్‌ను రెండుకోట్లకు గుజరాత్ సాధించింది. మరొక అన్‌క్యాప్డ్ బ్యాటర్ విద్రా దినేశ్‌కు భారీ ధర పలికింది. యూపి వారియర్స్ 1.3 కోట్లకు సొంతంచేసుకుంది. భారత ఆల్‌రౌండర్లు అమన్‌దీప్‌కౌర్ సైమా ఠాకూర్‌లు కనీసధరలకే వెళ్లారు. మరొ ఆల్‌రౌండర్ సంజనను 15 లక్షలకు ముంబయి తీసుకుంది. అన్‌క్యాప్డ్ భారత స్పిన్నర్‌ప్రియా మిశ్రా గుజరాత్‌జెయింట్స్ 20 లక్షలకు సాధించింది.

ద్రావిడ్ సార్‌నే ఫాలో అవుతా!

మిడిలార్డర్ బ్యాటర్ రింకూసింగ్

న్యూఢిల్లీ: భారత్ దక్షిణాఫ్రికా జట్లమధ్య ఆదివారంనుంచి సిరీస్‌ప్రారంభం అవుతోంది. ఇపుడు అందరి దృష్టి మిడిలార్డర్ బ్యాటర్ రింకూసింగ్‌పైనే ఉంది. నయా ఫినిషర్‌గా గుర్తింపు తెచ్చుకోడానికి ప్రయత్నిస్తున్న ఆతడు ఆసీస్‌తో పొట్టిసిరీస్‌లో అదరగొట్టాడు. దక్షిణాఫ్రికా పరనయటనలోనూ కీలకపాత్ర పోషించాలనిచూస్తున్నాడు. టీమిండియా ప్రధానకోచ్ రాహుల్‌ద్రవిడ్ తనతో సంభాషించినట్లురింకూసింగ్ తెలిపాడు. ఐదు లేదా ఆరోస్థానంలో బ్యాటింగ్‌కు వచ్చే అవకాశం ఉంది. ఈ సిరీస్‌కోసం ఆసక్తిగా ఉన్నానని, మా తొలిప్రాక్టీస్ సెషన్ అద్భుతంగా సాగిందని, వాతావరణంకూడా బాగుందని, రాహుల్‌ద్రవిడ్‌తోపనిచేసే ఛాన్స్ రావడం నా అదృష్టం అన్నాడు. సహజంగా నువ్వు ఎలా ఆడతావో ఆలాగే షాట్లు కొట్టెయ్ అనిసందేశం ఇచ్చారని ఐదు లేదా ఆరోప్లేస్‌లో ఆడాల్సి ఉంటుందని కూడా చెప్పారన్నాడు. అయితే ఆత్మవిశ్వాసంతో ఉండాలని ద్రవిడ్ హితబోధ చేసాడు. యుపి తరపున ఇదేస్థానంలో చాన్నాళ్లు ఆడా. నాకెంతో కలిసొచ్చిన స్థానం. నాలుగైదు వికెట్లు పడిన తర్వాత ఆడటమంటే ఎలాంటి బ్యాటర్‌కైనా కష్టమే. కానీ దూకుడుగా ఆడటం ఇంకనఆ కష్టమని దక్షిణాఫ్రికా సిరీస్‌లో కూడా ద్రవిడ్‌సార్‌నే ఫాలో అవుతానని రింకూసింగ్ చెప్పాడు.

బిసిసిఐ సంపద రూ.18,700 కోట్లు!

న్యూఢిల్లీ: భారత క్రికెట్ నియంత్రణ మండలి బిసిసిఐ ప్రపంచంలోనే అత్యంత సంపన్నమైన క్రికెట్‌బోర్డు. ఒంటిచేత్తో ప్రపంచ క్రికెట్‌ను శాసిస్తోంది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌సైతం భారతక్రికెట్ బోర్డు కనుసన్నల్లోనే పనిచేస్తోంది. అందుకే ఏ క్రికెట్ బోర్డు కూడా బిసిసిఐతో కయ్యాన్ని కోరుకోదు. తమ రాబడి రెట్టింపుచేసుకునేందుకు భారత్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడేందుకు ఆసక్తిచూపిస్తాయి. భారత్‌లో క్రికెట్‌ను ఒకమతంలా భావించడం బిసిసిఐకి కలిసి వచ్చింది. అభిమానుల పిచ్చి బోర్డుకు కాసుల వర్షం కురిపిస్తోంది. ఐపిఎల్‌తో బిసిసిఐ ఆదాయం పదిరెట్లుపెరిగింది. బ్రాడ్‌కాస్టింగ్ రైట్స్ ద్వారానే బిసిసిఐకి 70శాతం ఆదాయం వస్తోంది. ప్రస్తుతం బిసిసిఐ నికర సంపద 18,700 కోట్లు. బిసిసిఐ దగ్గరా మరే క్రికెట్‌బోరడ్డు లేకపోవడం గమనార్హం. బిసిసిఐ తర్వాత క్రికెట్ ఆస్ట్రేలియా 658 కోట్లతో రెండోస్థానంలో ఉంది. ఆసీస్ కంటే బిసిసిఐ సంపద 28 రెట్లు ఎక్కువ ఉంది. ఐపిఎల్ రాకతోనే బిసిసిఐ ఆదాయం ఒక్కసారిగాపెరిగింది భారత్‌కు ఆతిథ్యం ఇస్తున్న దక్షిణాఫ్రికా 45 మిలియన్ అమెరికా డాలర్లతో ఆరోస్థానంలో ఉంది. దక్షిణాఫ్రికా నికర ఆదాయం బిసిసిఐన ఎటవర్త్‌లో రెండుశాతం మాత్రమే. ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్‌బోర్డు 59 మిలియన్ అమెరికా డాలర్లతో నాలుగోస్థానంలో ఉంది. క్రికెట్ దక్షిణాఫ్రికాకు భారత్ వర్సెస్‌సౌతాఫ్రికా సిరీస్‌లతో భారీ ఆదాయం సమకూరుతోంది. మూడు టి20లు, మూడు వన్డేలు రెండు టెస్ట్‌లతో క్రికెట్‌సౌతాఫ్రికాకకు 68.7 మిలియన్ డాలర్ల రాబడి వస్తుందని తెలిపింది. మూడేళ్లుగా ప్రొటీస్ వరుసగా ఏడాదికి 6.3 మిలియన్, 10.5 మిలియన్, 11.7 మిలియన్ డాలర్ల ఆదాయం కోల్పోయింది. భారత పర్యటనతో ఈ నష్టం భర్తీచేసుకుంటుందని పరిశీలకుల అంచనా.

చూపుమందగించడంవల్లనే రిటైర్మెంట్

ప్రొటీస్ స్టార్ బ్యాటర్ ఎబిడివిలియర్స్

న్యూఢిల్లీ: మైదానంలో అన్నివైపులా షాట్లు బాదే ఎబిడివిలియర్స్‌కు 360 డిగ్రీల ఆటగాడని పేరు. భీకర ఫామ్‌లో ఉన్నపుడే అకస్మాత్తుగా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికి ఆశ్చర్యపరిచాడీ దక్షిణాఫ్రికా స్టార్ బ్యాటర్. తన వీడ్కోలుకు కారణం మందగించిన తన కంటిచూపే అనిచెప్పాడు ఎబిడి. ఒకరోజు మా అబ్బాయి పాదం నా కంటికి బలంగా తగిలింది. అప్పటినుంచే కుడికంటిచూపు నెమ్మదిగా తగ్గడం మొదలయింది. శస్త్రచికిత్సకూడా అవసరమైంది. ఇలాంటి కంటితో ఎలా ఇన్నిరోజులు ఆడావు అని డాక్టర్‌కూడా ఆశ్చర్యపోడాడు. కానీ అదృష్టం కొద్దీ కెరీర్‌లో చివరి రెండేళ్లు నా ఎడమకంటికి ఎలాంటి ఇబ్బంది రాలేదని డివిలియర్స్ చెప్పాడు. 2018లో అంతర్జాతీయ క్రికెట్‌నుంచి తప్పుకున్న ఎబమిడి 2021లో ఐపిఎల్‌కు కూడా వీడ్కోలుపలికాడు.

మహిళా లీగ్‌లో అన్‌సోల్డ్ హీరోయిన్లు!

ముంబయి: మహిళాప్రీమియర్‌లీగ్‌కు రికార్డుస్థాయిలో ధరలు పలికిన క్రీడాకారులు కొందరైతే అసలు వేలంలో పట్టించుకోని అన్‌సోల్డ్ హీరోయిన్‌లు కూడా ఉన్నారు. భారత జట్టులో కీలక ఆల్‌రౌండర్‌గా ఉన్న దేవిక వైద్యను ఏ ఫ్రాంచైజీకూడా తీసుకోలేదు. ఆరంభసీజన్‌కోసం ఆమెను రూ.1.4 కోట్లుపెట్టియూపివారియర్స్ దక్కించుకుంది. కానీ రాణించకపోవడంతో వదులుకుంది. టీమిండియా స్టార్‌ప్లేయర్లు సుష్మవర్మ, భారతి పుల్మాలి, మోనామెష్రామ్, పూనమ్ రౌత్‌లకు నిరాశే ఎదురైంది. వీరిని ఏ ఫ్రాంచైజీకూడా కొనుగోలుచేయలేదు. భారీ ధరకు వసానతరని భావించిన ఆసీస్ ఆల్‌రౌండర్ కిమ్‌గార్త్ రూ.50 లక్షలు, వెస్టిండీస్ ఆల్‌రౌండర్ డాటిన్ రూ.50 లక్షలు, శ్రీలంక ఆల్‌రౌండర్ చమరి ఆటపట్టు రూ.30 లక్షలన ఉతీసుకోడానికి ఏ ఫ్రాంచైజీకూడా ఆసక్తి చూపించలేదు.

స్విగ్గీ, జొమాటోతోనే మాకు పోటీ: ఎడెల్వీస్ సిఇఒ

ముంబై, డిసెంబరు 9: భవిష్యత్ అవసరాల కోసం ఎంతో కొంత దాచుకోవాలని ఒకప్పటి తరం యువతకు సూచించేది. ఇప్పుడంటే అనేక పెట్టుబడి సాధనాలు అందుబాటులోకి వచ్చాయి.

దీంతో నెలనెలా ఎంతో కొంత మొత్తాన్ని క్రమానుగత పెట్టుబడి విధానంలో ఇన్వెస్టర్లు సిప్ పద్ధతిలో వివిధ మ్యూచువల్ ఫండ్స్ పథకాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎడిల్వీస్ మ్యూచువల్ ఫండ్స్ సిఇఒ, ఎండి రాధికా గుప్తా కీలక వ్యాఖ్యలు చేశారు. తమకు స్విగ్గీ, జొమాటో, నెట్‌ప్లిక్స్‌తోనే పోటీ అంటున్నారు. ఒక మ్యూచువల్ ఫండ్ సంస్థకు అధినేత అయిన ఆమె ఎందుకలా అన్నారు? బాంబే షేవింగ్ కంపెనీ వ్యవస్థాపకుడు శంతను దేశ్‌పాండే 'ది బార్బర్‌షాప్ విత్ శంతను' పేరిట నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో రాధికా గుప్తా తాజాగా మాట్లాడారు. యువతకు పొదుపు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మ్యూచువల్ ఫండ్స్ ఇండస్ట్రీ స్విగ్గీ, జొమాటో, నెట్‌ప్లిక్స్ వంటి కంపెనీలతో పోటీ పడుతోందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఎవరైనా నెలకు రూ.50-60 వేలు సంపాదిస్తూ ఉంటే అందులో నెలకు ఎంతో కొంత పొదుపు చేయండి. చాలా మంది తగినంత మొత్తం లేక సిప్ విధానం లో కనీసం రూ.100 కూడా పెట్టుబడి పెట్టలేకపోతున్నామని నాతో చెబుతుంటారు. కానీ నెట్‌ప్లిక్స్‌కు నెలకు రూ.100 కడుతుంటారు. దేశంలో ఒటిటి ప్లాట్‌ఫాంలు, స్విగ్గీ, జొమాటోకు 40 కోట్ల మంది కస్టమర్లు ఉంటే, మ్యూచువల్ ఫండ్స్ ఇండస్ట్రీలో కేవలం 4 కోట్ల మంది మాత్రమే పెట్టుబడి పెడుతున్నారు. అందుకే స్విగ్గీ, జొమాటోతోనే మా పోటీ' అని రాధికా గుప్తా అన్నారు. 'ఒకప్పటి తరం బతకడానికి చాలా కష్టపడే వారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. ఆదాయాలు పెరిగాయి. ఇప్పటి తరానికి ఆదాయానికి కొదవలేదు. కానీ వారిలో పొదుపు చేయాలన్న భావన కనిపించడం లేదు' అని రాధికా గుప్తా ఆందోళన వ్యక్తం చేశారు. తమ భవిష్యత్తు కోసం యువత ఎంతో కొంత ఇన్వెస్టర్లు చేసుకోవాలని సూచించారు.

అమ్మకానికి సహారా కంపెనీ..

ముంబై, డిసెంబరు 9: ఇటీవల సహారా గ్రూప్ అధినేత సుబ్రతారాయ్ మృతి చెందిన సంగతి విదితమే. అయితే ఆయన మరణం తర్వాత కంపెనీలో పెట్టుబడులు పెట్టిన వారి భవితవ్యం, ఇతర చట్టపరమైన పరిష్కారాలపై ఆందోళనలు వ్యక్తమయ్యాయి. సహారా గ్రూప్ అనుబంధ సంస్థపై నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ దివాలా చర్యలకు ఆదేశించింది. సహారా క్యూ షాప్ యూనిక్ ప్రొడక్ట్ రేంజ్ సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్‌కు బకాయిలు చెల్లించడంలో డిఫాల్ట్ చేసిందని జస్టిస్ కిషోర్ వేములపల్లి నేతృత్వంలోని ట్రిబ్యునల్ ముంబై బెంచ్ పేర్కొంది. సహారా క్యూ షాప్ 2012లో వినియోగదారు ప్యాకేజీ వస్తువులు, రిటైల్ వ్యాపారంగా ప్రారంభించబడింది. దివాలా కోడ్ కింద ఈ కేసు ఆమోదయోగ్యమైనదని ఎన్సీఎల్టీ అభిప్రాయపడింది. సహారాగ్రూప్ కంపెనీ రోజువారీ వ్యవహారాలను పర్యవేక్షించేందుకు ఉదయకుమార్ భాస్కర్ భట్‌ను మధ్యంతర రిజల్యూషన్ లేదా ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్‌గా ట్రిబ్యునల్ నియమించింది. సిగ్మా సప్లై చైన్ ఐబిసి కింద డిసెంబర్ 2021లో సెక్షన్-9 దరఖాస్తును దాఖలు చేసింది. సహారా క్యూ షాప్‌కు రూ.4.75 కోట్లు బకాయి పడింది. దీంతో కంపెనీకి వ్యతిరేకంగా దివాలా చర్యలను ప్రారంభించాలని కోరింది. అయితే సహారా క్యూ షాప్ తరపు న్యాయవాది సిగ్మా సప్లై చైన్ పిటిషన్ చట్ట పరంగా సమర్థనీయం కాదని, దానికి కరొట్టివేయడానికి అర్హమని వాదించారు. ఎన్‌సిఎల్‌టి తన ఆర్డర్‌లో సహారా గ్రూప్ కంపెనీ భారతదేశంలోని కంపెనీ గిడ్డంగుల్లో వస్తువుల నిర్వహణ, నిల్వ, పరిపాలన, అరేంజ్‌మెంట్స్ కోసం సిగ్మా సప్లై చైన్‌తో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

వాణిజ్యం

ముంబై, డిసెంబరు 9: గ్రీన్ ఎనర్జీ విభాగంలో అదానీకి చెందిన కంపెనీ అత్యుత్తమ స్థానంలో నిలిచింది. క్లీన్‌ఎనర్జీ కమ్యూనికేషన్, రీసెర్చ్ సంస్థ మెర్‌కామ్ కేపిటల్ డేటా ప్రకారం, భారీ స్థాయి సోలార్ పివి అభివృద్ధిలో అదానీ గ్రీన్ ఎనర్జీ 18.1 జిడబ్ల్యూ

వరల్డ్ నంబర్ 2 అదానీ గ్రీన్ ఎనర్జీ

తో రెండవ స్థానంలో ఉంది. జులై 2022 నుంచి జూన్ 2023 వరకు ఉన్న డేటా ఆధారంగా ఈ ర్యాకును కేటాయించారు. ప్రాజెక్ట్‌ల కార్యాచరణ సామర్థ్యం పిపిఎ ఒప్పందాలు, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు, ఒక మెగావాట్ లేదా అంతకంటే ఎక్కువ ఉన్న భారీ స్థాయి ప్రాజెక్టులను పరిశీలించి ఈ డేటాను రూపొందించినట్లు మెర్‌కామ్ కేపిటల్ తెలిపింది. ఈనివేదికలో 41.3 జిడబ్ల్యూ సామర్థ్యంతో ఫ్రాన్స్‌కు చెందిన టోటల్ ఎనర్జీస్ మొదటిస్థానంలో ఉంది. ఇది ప్రపంచంలోనే టాప్ సోలార్ పివి డెవలపర్‌గా నిలిచింది. ఈ ర్యాంకుపై అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. 'మెర్‌కామ్ కేపిటల్ ర్యాంకులో పెద్దస్థాయి సోలార్ పివి డెవలపర్‌లలో ప్రపంచ వ్యాప్తంగా రెండవ స్థానంలో ఉండడం చాలా సంతోషంగా ఉంది. ఈ గుర్తింపు ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పునరుత్పాదకశక్తి సాధనాల్లో మమ్మల్ని ఒకటిగా చేస్తుంది. 2030 నాటికి 45 జిడబ్ల్యూ పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించడానికి నిరంతరం కృషి చేస్తామని' ఆయన అన్నారు.

షేర్ల బైబ్యాక్‌కు భారీ డిమాండ్

ముంబై, డిసెంబరు 9: ఐటి దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఈక్విటీ పెట్టుబడిదారుల నుంచి తన షేర్లను తిరిగి కొనుగోలు చేస్తోంది. అయితే తాజా దఫాలో కంపెనీ రూ.17వేల కోట్ల విలువైన షేర్లను తిరిగి కొనుగోలు చేస్తోంది. అయితే టిసిఎస్ తాజా షేర్ల బైబ్యాక్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. పెట్టుబడిదారులు కంపెనీ కొనుగోలు చేయాల్సిన షేర్ల కంటే ఏడు రెట్లు అధికంగా తమ షేర్ల విక్రయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో గరిష్టంగా 4.01 కోట్ల షేర్లను తిరిగి కొనుగోలు చేయాలని నిర్ణయించినప్పటికీ, మొత్తం 26.9 కోట్ల షేర్లకు టెండర్లు వచ్చినట్లు స్టాక్ ఎక్స్ఛేంజ్ డేటా వెల్లడించింది. సెప్టెంబర్ త్రైమాసికం ముగిసే సమయానికి టిసిఎస్‌లో ప్రమోటర్ల వాటా 72.3 శాతంగా ఉంది. టిసిఎస్ షేరు 0.4శాతం లాభంతో రూ.3,617 వద్ద ముగిసాయి. టిసిఎస్ టెండర్ ద్వారా బైబ్యాక్ ధరను ఒక్కో షేరుకు రూ.4,150గా నిర్ణయించింది. ఇది గత ముగింపు ధర కంటే దాదాపు 15 శాతం ఎక్కువ. కంపెనీ ప్రకటించిన దాని ప్రకారం రికార్డు తేదీ నవంబర్ 25న టిసిఎస్ షేర్లను కలిగి ఉన్న వాటాదారులు మాత్రమే షేర్ల బైబ్యాక్‌లో పాల్గొనేందుకు అర్హులు. చాలా మంది రిటైల్ ఇన్వెస్టర్లు ఈ ఆర్బిట్రేజ్ ప్రయోజనాలను పొందాలనే ఉద్దేశ్యంతో రికార్డు తేదీకి ముందే టిసిఎస్ షేర్లను కొనుగోలు చేశారు. 2022లో టిసిఎస్ అతిపెద్ద బైబ్యాక్‌లో రూ.18వేల కోట్ల విలువైన షేర్లను మార్కెట్ నుంచి తిరిగి కొనుగోలు చేసింది. ఇందులో రిటైల్ పెట్టుబడిదారుల ఆమోదం నిష్పత్తి 14 నుంచి 21 శాతం మధ్య, సాధారణ వర్గానికి 1-9శాతం మధ్య ఉంది. రిటైల్ పెట్టుబడిదారుల అంగీకార నిష్పత్తి 2017-18 సంవత్సరాల్లో 100 శాతంగా ఉంది. అంటే ఈ రెండు సంవత్సరాల్లో టిసిఎస్ నిర్వహించిన బైబ్యాక్‌లలో రిటైల్ ఇన్వెస్టర్లు అమ్మకానికి దరఖాస్తు చేసిన అన్ని షేర్లను కంపెనీ కొనుగోలుకు అంగీకరించింది. 2017-2022 మధ్య కాలంలో టిసిఎస్ నాలుగు సార్లు షేర్ల బైబ్యాక్ నిర్వహించింది. ఇందులో భాగంగా మొత్తం 66వేల కోట్ల రూపాయలు విలువైన షేర్లను ఇన్వెస్టర్ల నుంచి తిరిగి కొనుగోలు చేసింది. ఈ బైబ్యాక్ కార్యక్రమాలన్నింటిలో టాటా సన్స్ 41,895 కోట్ల రూపాయలు విలువైన షేర్లను టెండర్ చేసింది.



4 లక్షల కోట్ల డాలర్లకు భారత్ మార్కెట్లు

ముంబై, డిసెంబరు 9: ప్రస్తుతం భారత్ స్టాక్ మార్కెట్లు విదేశీ ఇన్వెస్టర్లను తమ రాబడులతో ఆకట్టుకుంటున్నాయి. దీనికి తోడు వరుసగా గడచిన యేడాది కాలంలో మార్కెట్లోకి కొత్త కంపెనీలు తమ ఐపిఒలను లాంచ్ చేశాయి. దీంతో భారత్ స్టాక్ మార్కెట్ల మొత్తం మార్కెట్ విలువ నవంబరు 29, 2023న సరి కొత్త మైలురాయి 4 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. వాస్తవానికి మే 2021లో దేశీయ స్టాక్ మార్కెట్ల విలువ 3లక్షలకోట్ల డాలర్ల మార్కుకు చేరిన విషయం విదితమే. అయితే తక్కువ కాలంలోనే ఒక లక్ష కోట్ల డాలర్ల వృద్ధిని నమోదు చేయడం వెనుక అనేక కంపెనీలు, రంగాలున్నాయి. రెండేళ్లకాలంలోనే మార్కెట్ విలువ ఒక లక్ష బిలియన్‌డాలర్ల మార్కెట్ విలువను కలిగి ఉన్నాయి. ఇందులో ఐటిసి 32.98 బిలియన్ డాలర్లు, రిలయన్స్ ఇండస్ట్రీస్ 32.85 బిలియన్ డాలర్లు, భారతీ ఎయిర్‌టెల్ 30.71 బిలియన్ డాలర్లు, ఎల్‌అండ్‌టి 28బిలియన్ డాలర్లు, ఐసిఐసిఐ బ్యాంకు 22.39 బిలియన్ డాలర్లు, అదానీ పవర్ 21.47 బిలియన్ డాలర్లు, అదానీ ఎంటర్ ప్రైజెస్ 20.65 బిలియన్ డాలర్లు, టైటాన్ 19.4 బిలియన్ డాలర్లు తోడ్పాటును అందించాయి. రంగాలవారీగా పరిశీలిస్తే, ఆర్థికసేవల రంగం 178.08 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువను సృష్టించింది. ఒక లక్ష కోట్ల మార్కెట్ విలువలో ఎక్కువ వాటాను కలిగి ఉంది. దీని తర్వాత కేపిటల్ గూడ్స్ 145.18 బిలియన్ డాలర్లు, ఆటోమొబైల్ అండ్ కాంపోనెంట్స్ సెక్టార్ 81.99 బిలియన్ డాలర్లు, ఎఫ్‌ఎంసిజి సెక్టార్ 73.11 బిలియన్ డాలర్లు, పవర్ 69.16 బిలియన్ డాలర్లు తోడ్పా టును అందించాయి. అలాగే వేగవంతమైన పెరుగుదలకు ప్రధాన కారణం ఐపిఒల రూపంలో మార్కెట్లోకి ప్రవేశించిన కొత్త కంపెనీల లిస్టింగ్ అని కొట్టిపారేయలేము.

ఆహార భద్రతపై కేంద్రం అప్రమత్తం..

న్యూఢిల్లీ, డిసెంబరు 9: దేశంలో ఆహార భద్రతకు ఎటువంటి విఘాతం కలగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. సమయానుగుణంగా మార్కెట్ పరిస్థితులను అంచనా వేస్తూ, బియ్యం, గోధుమలు, ఉల్లి, బంగాళదుంప, టమోటో వంటి ఉత్పత్తులపై నిషేధం విధిస్తూ ఓపెన్ మార్కెట్‌ను కంట్రోల్ చేస్తోంది. తాజాగా ఉల్లి ఎగుమతులను బ్యాన్ చేసిన మోడీ గవర్నమెంట్, గోధుమల నిల్వపై కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని రాష్ట్రాల్లోని హోల్ సేల్, రిటైల్ వ్యాపారులతో పాటు ఫుడ్ ప్రాసెసర్లకు గోధుమ స్టాక్ నిల్వపై పరిమితిని విధిస్తూ వినియోగదారుల వ్యవహారాల శాఖ నిర్ణయం తీసుకుంది. మార్చి 31, 2024 వరకు ఈ ఆంక్షలు అమలులో ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, గోధుమ నిల్వలు, స్టాక్ పరిమితిని ఆయా సంస్థలు ప్రభుత్వ పోర్టల్‌లో నమోదు చేయాలి. ఈ నిబంధలను ఉల్లంఘించినా లేదా పోర్టల్‌లో డేటా అప్లోడ్ చేయడంలో అలసత్వం వహించినా, ఆయా సంస్థలపై నిత్యావసర వస్తువుల చట్టంలోని పలు సెక్షన్ల ప్రకారం చ